పుష్పపల్లకి సేవలో మొగిలీశ్వరుడు

బంగారుపాళ్యం, మార్చి 3 ప్రభాతవార్త: మహాశివరాత్రి బ్రహ్మోత్సవాల్లో భాగంగా సోమవారం రాత్రి పుష్పపల్లకి సేవలో మొగిలీశ్వరుడు భక్తులకు దర్శనమిచ్చాడు. ఉదయం ఆలయ అర్చకులు స్వామి, అమ్మవార్లకు ప్రత్యేక అభిషేక పూజలు నిర్వహించారు. రాత్రి వివిధ పుష్పాలు, విద్యుత్ దీపాలతో అలంకరించిన పుష్పపల్లకిపై స్వామి, అమ్మవార్ల ఉత్సవ మూర్తులను వుంచి ఊరేగించారు. ఆలయ మాడ వీధుల్లో ఉత్సవంను నిర్వహించారు. ఉభయదారులుగా బొమ్మాయిపల్లికి చెందిన ఈశ్వర్‌నాయుడు కుటుంబసభ్యులు వ్యవహరించారు. ఇందులో ఆలయ వంశపారంపర్య ధర్మకర్త ఎంబి విజయకుమార్, ఇఓ మునిరాజు, పరిసర ప్రాంతాల గ్రామస్తులు, భక్తులు పాల్గొన్నారు.

తిరుపతి - చిత్తూరు
తెలుగు జాతీయ దినపత్రిక
వార్త

సింహాసనంపై కైలాసనాథునిరాజసం
కామధేను వాహనంపై అమ్మవారు



(శ్రీకాళహస్తి-ప్రభాతవార్త)

మహాశివరా త్రి బ్రహ్మోత్సవాల్లో భాగంగా సోమవారం రాత్రి సింహాసనం వాహనంపై కైలాసనాథుడు దివ్యాలంకారభూషితుడై పట్టణ ప్రజలకు దర్శనమిచ్చాడు. అలాగే అమ్మవారు కామధేను వాహనంపై తమభక్తులకు దర శనమిచ్చారు. ఈ ఏడాది బ్రహ్మోత్సవాల వాహన సేవల్లో ఇది చివరిది. బ్రహ్మోత్సవాల ధ్వజావరోహణ అనంతరం స్వామి అమ్మవార్లను పట్టణంలో ఊరేగించటం ఆనవాయితి. ఆలయంలో ధ్వజావరోహణ కార్యక్రమాలు రాత్రి ఎనిమిది గంటల వరకు జరిగాయి. దాంతో ఉత్సవం ఆలస్యమైంది. ఆలయంలో మహాశివరాత్రి బ్రహ్మోత్సవాల సందర్భంగా యాగశాలలో ఏర్పాటు చేసిన కలశాలకు ప్రత్యేక పూజలుజరిపారు. తరువాత స్వామి గర్భగుడి ఎదురుగా శాస్త్రోక్తంగా పూజలు జరిపారు. అక్కడ ఏర్పాటు చేసిన హోమాలు, కలశాలల్లోని నీటితో స్వామి అమ్మవార్ల ఉత్సవర్లకు అభిషేకాలు జరిపారు. తరువాత స్వామి అమ్మవార్లను ఊరేగింపుకు అలంకార మండపంలో, సూరి గురుకుల్‌లు చక్కగా ముస్తాబు చేసారు. అక్కడ నుంచి ఆలయ సంప్రదాయం ప్రకారం పాతాళ వినాయక ఆలయం నుంచి శివయ్యగోపురం గుండా రాజగోపురం నుంచి స్వామి అమ్మవార్లను వాహనాల మండపం వద్దకు చేర్చారు. అక్కడ స్వామివారిని సింహాసనం వాహనంపై అమ్మవారిని సింహావాహనంపై ప్రతిష్టించారు. మేళతాళాలు మంగళవాయిద్యాలతో, వివిధ నాట్యాలతో, ఉత్సవాన్ని సాగించారు. ఉత్సవంతో పాటు ఉత్సవాల ఇన్‌చార్జి ఎఇఓ లోకేష్‌బాబు, టెంపుల్ ఇన్స్పెక్టర్లు హరియాదవ్, సుదర్శనం దఫేదార్ దామోదరంలు తోడు రాగా సాగించారు.

ధ్వజావరోహణంః-

శ్రీకాళహస్తీశ్వరాలయంలో నిర్వహిస్తున్న మహాశివరాత్రి బ్రహ్మోత్సవాల్లో భాగంగా సోమవారం సాయంత్రం ఆలయంలో గత నెల 22న ధ్వజారోహణకు సంబంధించి ధ్వజస్థంభంపై అధిరోహించిన భక్తులు సమర్పించిన చీరలను మళ్ళీ భక్తులకు చేర్పించుటకు ధ్వజావరోహణ కార్యక్రమాలను నిర్వహించారు. ఈ కార్యక్రమాలను సంప్రదాయబద్ధంగా నిర్వహించారు. ఆలయ ప్రధానార్చకులు డాక్టర్ స్వామినాథన్ గురుకుల్, పౌరోహితులు అర్థగిరి స్వామి సారధ్యంలో నిర్వహించారు. వేదపండితులు వేద మంత్రాలను చదువుతుండగా ఆలయ సంప్రదాయం మేరకు ఉత్సవాలను నిర్వహించారు. అనంతరం స్వామి అమ్మవార్లకు అభిషేకం నైవేద్యం సమర్పించి ధ్వజావరోహణ కార్యక్రమాలను జరిపారు. ఈ కార్యక్రమాల్లో ఆలయ కార్యనిర్వహాణాధికారి డి.బాపిరెడ్డి ఆలయ ఇన్స్పెక్టర్లు హరియాదవ్, సుదర్శనం, సిఎస్ఓ నాగభూషణం పాల్గొన్నారు.

తెలుగు తమ్ముళ్లల్లో జోష

సిఎం ప్రకటనతో ఆలయాలు.. మార్కెట్ కమిటీ పదవులపై ఆశలు !!

కుప్పం, మార్చి 3 ప్రభాతవార్త

సిఎం చంద్రబాబునాయుడు నేతృత్వంలోని ఎన్డీయే ప్రభుత్వం అధికారంలో వచ్చాక విడతల వారీగా ప్రభుత్వ నామినేటెడ్ పదవులను భర్తీ చేసుకుంటూ వస్తున్న విషయం విదితమే. కాగా మే నెలలో కడప జిల్లాలో జరిగే తెలుగుదేశం పార్టీ మహానాడు కార్యక్రమం లోపలే అన్ని ప్రభుత్వ, పార్టీ పదవులు కేటాయించాలని సిఎం చంద్రబాబునాయుడు, మంత్రి నారా లోకేష్‌లు కృతనిశ్చయంతో ఉన్నారు. ఇటీవలే తాజాగా వివిధ ఆలయాలు, మార్కెట్ కమిటీ పదవులను మార్చి నెలాఖరులోగా చేపడ్తామని సిఎం ప్రకటించిన నేపథ్యంలో పదవులపై ఆశలు పెంచుకున్న అధికార, కూటమి నాయకుల్లో కొంత జోష్ వచ్చిందనే చెప్పాలి. అధికారంలో వచ్చి తొమ్మిది నెలలవుతున్న సమయంలో తమ అదృష్టాన్ని పరీక్షించుకునేందుకు నేతలు సన్నద్ధమవుతున్నారు.

నాయకుల జాతకాలు తెలుసుకున్నాకే : తెలుగుదేశం పార్టీ నుంచి పదవులు ఆశిస్తున్న నేతల జాతకాలను ఇప్పటికే సిఎం చంద్రబాబునాయుడు తెలుసుకున్నారు. పార్టీ పరంగా ఆయా నేతల పనితీరు, ప్రజలతో సత్సంబంధాలు, పార్టీ కోసం కష్టపడిన తీరు తదితరాల గురించి వివరాలు ఇప్పటికే అధిష్టానం వద్దకు చేరాయి. ఈ నేపథ్యంలో పార్టీ కోసం కష్టపడిన నేతలకే పదవుల్లో తగు ప్రాధాన్యత ఇవ్వాలని సిఎం నిర్ణయించారు.

ప్రధాన ఆలయాలపై నేతల దృష్టి

ఉమ్మడి జిల్లాలో ప్రసిద్ధి చెందిన ప్రధాన ఆలయాల పదవులపై నేతలు దృష్టిసారించారు. గత నాలుగు నెలల క్రితమే ప్రపంచ ప్రసిద్ధి చెందిన టిటిడికి పాలకవర్గాన్ని ప్రభుత్వం నియమి ంచింది. ఇక దీనికితోడు ఉమ్మడి జిల్లాలోని శ్రీకాళహస్తి, కాణిపాకం, తిరుపతి, కుప్పం గంగమ్మ ఆలయాలు, బోయకొండ గంగమ్మ ఆలయంలతో పాటు మిగతా ఆలయాలకు పాలకమండళ్లను ప్రభుత్వం ఏర్పాటుచేయనుంది. అదేవిధంగా ఉమ్మడిజిల్లాలోని వ్యవసాయ మార్కెట్ కమిటీలకు సైతం పాలకమండళ్లను ఏర్పాటుచేయాల్సి ఉంది. ఈ కమిటీలకు సంబంధించి ఇప్పటికే ఛైర్మన్ పదవులు ఏయే కులాలకు కేటాయించాలో జిల్లా కలెక్టర్లు ప్రభుత్వానికి ప్రతిపాదనలు పంపారు. ఎఎంసి పదవుల్లో మహిళలకు సైతం పలుచోట్ల ఛైర్మన్ పదవులు దక్కే అవకాశం ఉంది. ఎటొచ్చీ ఈ పదవులనీ ్న ఈనెలాఖరులోగా భర్తీ అయ్యే అవకాశాలు ఉన్నాయని పార్టీ శ్రేణులు ఆశగా ఎదురుచూస్తున్నాయి. పదవులకోసం ఆయా ప్రాంతాల ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీల మద్దతు పొందేందుకు నేతలు ఉత్సాహం చూపుతున్నారు.

మా వైద్యుల గోడు...వినిపించదా....!
-మూగజీవులతో జూడాలు వినూత్న నిరసన

తిరుపతి విద్య మార్చి 3 ప్రభాత వార్త

గౌరవవేతనం పెంచాలంటూ తిరుపతి ఎస్వీ వెటర్నరీ వర్సిటీలో పశువైద్య విద్యార్థులు నిరవధిక సమ్మె 29వ రోజుకు చేరింది. ఇందులో భాగంగా సోమవారం వెటర్నరీ జూడాలు వినూత్న రీతిలో మూగజీవాలైన శునకాలు, పిల్లులు, ఆవులు, లేకదూడలకు పూలమాలలు వేసి నిరసన వక్తం చేశారు. సమ్మె చేస్తున్న ప్రాంతంలో విద్యార్థుల పెద్ద ఎత్తున నినాదాలు చేస్తున్నా మూగజీవులు బెదరకుండా ఆసక్తిగా వైద్య విద్యార్థుల ఒడిలో కూర్చొని నిరసన తెలపడం అందరినీ ఆశ్చర్యానికి గురిచేసింది. అనంతరం ఏఐఎస్ఎఫ్, ఎన్ఎల్ఎస్ఏ విద్యార్థి సంఘాల నాయకులు బండిచలపతి, ప్రవీణ్, సుందర్రాజు వెటర్నరీ జూడాలకు మద్దుతు పలికారు. వారు మాట్లాడుతూ విద్యార్థుల న్యామైన డిమాండ్ ను పరిష్కరించడంలో ప్రభుత్వం, వర్సిటీ అధికారులు విఫలమయ్యారని విమర్శించారు. సమ్మె విరమింపచేయాలని విద్యార్థులను బెదిరిస్తే జిల్లాలోని అన్ని విద్యార్థి సంఘాల ఐక్యవేధిక ఆధ్వర్యంలో పెద్ద ఎత్తున పోరాటాలు చేస్తామని హెచ్చరించారు. వెంటనే గౌరవవేతనాన్ని పెంచి సమ్మెను విరమింపజేయాల్సిన బాధ్యత ప్రభుత్వంపై ఉందన్నారు.

పారిశుద్ధ్య పనులను పరిశీలించిన కమిషనర్

తిరుపతి కార్పొరేషన్, మార్చి 3, ప్రభాతవార్త

తిరుపతి నగరంలో జరుగుతున్న పారిశుద్ధ్య పనులను సోమవారం ఉదయం అధికారులతో కలసి పరిశీలించారు. నగరంలోని 26 వ వార్డులో గల టి.పి. ఏరియా, నెహ్రూ వీధి, గ్రూప్ థియేటర్ రోడ్డు, రైల్వే స్టేషన్ రోడ్డు, విష్ణు నివాసం తదితర ప్రాంతాల్లో ఉదయం ప్రజా మరుగుదొడ్లు, రోడ్లు, పారిశుద్ధం తదితరాలను పరిశీలించారు. ఈ సందర్భంగా కమిషనర్ మాట్లాడుతూ ప్రజలు ఎక్కువగా సంచరించే రైల్వే స్టేషన్, తదితర ప్రాంతాల్లో ప్రజా మరుగుదొడ్లు శుభ్రంగా ఉంచాలని అన్నారు. రోడ్లపై ఉన్న చిన్న చిన్న గుంతలను కూడా వెంటనే పూడ్చాలని ఇంజినీరింగ్ అధికారులను ఆదేశించారు. హోటల్స్ వద్ద తడి, పొడి చెత్త సేకరణను పరిశీలించి, క్రమం తప్పకుండా చెత్త సేకరణ మరింత మెరుగ్గా చేపట్టాలని అధికారులను ఆదేశించారు. నూతనంగా నిర్మిస్తున్న భవనాల అనుమతులు పరిశీలించాలని ప్లానింగ్ అధికారులను ఆదేశించారు. కమిషనర్ వెంట సూపరింటెండెంట్ ఇంజినీర్ శ్యాంసుందర్, మునిసిపల్ ఇంజినీర్ తులసి కుమార్, హెల్త్ ఆఫీసర్ డాక్టర్ యువ అన్వేష్, రెవెన్యూ అధికారి రవి, డి.ఈ. లలిత, ఏసిపి లు బాలాజి, మూర్తి, సర్వేయర్ కోటేశ్వర రావు, శానిటరీ సూపర్ వైజర్ సుమతి తదితరులు ఉన్నారు.

బాధ్యతతో ప్రజల సమస్యలు పరిష్కారానికి చర్యలు
కలెక్టర్ సుమిత్‌కుమార్

చిత్తూరు రూరల్, మార్చి 3 ప్రభాతవార్త:

ప్రజల సమస్యలను పరిష్కరించడానికి అధికారులు బాధ్యత, ప్రత్యేక శ్రద్ధ వహించి విధులు నిర్వహించాలని కలెక్టర్ సుమిత్‌కుమార్ అధికారులను ఆదేశించారు. కలెక్టరేట్‌లోని నూతన సమావేశభవనంలో సోమవారం కలెక్టర్ సుమిత్‌కుమార్ ప్రజా ఫిర్యాదుల పరిష్కార వేదిక కార్యక్రమానికి హాజరై ప్రజల నుండి సమస్యలపై అర్జీలు స్వీకరించారు. ఈ కార్యక్రమంలో జాయింట్ కలెక్టర్ జి.విద్యాధరి, అసిస్టెంట్ కలెక్టర్ హిమవంశీ, డిఆర్ఓ మోహన్‌కుమార్, చిత్తూరు ఆర్డీఓ శ్రీనివాసులు, డిప్యుటీ కలెక్టర్లు అనుపమ, విజయలక్ష్మీలు ప్రజల నుండి సమస్యలపై అర్జీలు స్వీకరించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ ప్రజా ఫిర్యాదుల పరిష్కార వేదిక కార్యక్రమంలో ప్రజల నుండి సమస్యలపై అందిన అర్జీలను పరిష్కరించడానికి అధికారులు ప్రత్యేక శ్రద్ధ వహించాలని ఆదేశించారు. క్షేత్ర స్థాయిలో సమస్యలను పరిష్కరించడానికి ఉన్నత అధికారులు క్షేత్ర స్థాయి అధికారులు, సిబ్బందిని సమన్వయం చేసుకుని ముందుకు వెళ్ళాలన్నారు. ఎక్కడైనా ఆన్‌లైన్‌లో అర్జీలు రీ-ఓపెన్ అయితే వాటికి గల కారణాలను వివరించాల్సి వుంటుందని కలెక్టర్ స్పష్టం చేశారు.

ప్రజా ఫిర్యాదుల పరిష్కార వేదికకు 206 సమస్యలు

కలెక్టరేట్‌లో కలెక్టర్ సుమిత్‌కుమార్ సోమవారం నిర్వహించిన ప్రజా ఫిర్యాదుల పరిష్కార వేదిక కార్యక్రమానికి జిల్లా నలుమూలల వున్న ప్రజల నుండి సమస్యలపై 206 సమస్యలు అందాయి. ఈ కార్యక్రమంలో అత్యధికంగా రెవెన్యూ శాఖకు సంబంధించి సమస్యలపై 154 అర్జీలు అందాయి. ఈ కార్యక్రమంలో జాయింట్ కలెక్టర్ జి.విద్యాధరి, అసిస్టెంట్ కలెక్టర్ హిమవంశీ, డిఆర్ఓ మోహన్‌కుమార్, చిత్తూరు ఆర్డీఓ శ్రీనివాసులు, జిల్లా అధికారులు పాల్గొన్నారు.

తెప్పోత్సవాలకు పుష్కరిణి సిద్ధం
-నాణ్యతతో తెప్పలు నిర్మాణం పూర్తి

తిరుమల, మార్చి 3ప్రభాతవార్తప్రతినిధి:

శ్రీవేంకటేశ్వరస్వామి వార్షిక సాలకట్ల తెప్పోత్సవాలకు పవిత్రమైన స్వామివారి పుష్కరిణి సిద్ధమైంది. ఇప్పటికే పుష్కరిణిలో నీటిని శుద్ధిచేసిన ఇంజనీరింగ్ అధికారులు, వాటర్‌వర్క్స్ విభాగం అధికారులు అన్ని చర్యలు తీసుకున్నారు. తెప్పల నిర్మాణంలో పటిష్టమైన తమిళనాడు నుండి తెప్పించిన బెండ్లను ,కలప చెక్కలను వినియోగించారు. ఈనెల 9 ఆదివారం నుండి 13వతేదీ గురువారం వరకు ఐదురోజులపాటు జరగనున్నాయి. ఈ తెప్పోత్సవాలు ప్రతిరోజూ రాత్రి 7గంటల నుండి 8గంటల వరకు ఆలయ పుష్కరిణిలో వేడుకగా నిర్వహిస్తారు. తెప్పోత్సవాల్లో తొలిరోజు మార్చి 9వతేదీ ఆదివారం సాయంత్రం సీతాలక్ష్మణ ఆంజనేయస్వామి సమేత శ్రీరామచంద్రమూర్తిగా తెప్పలపై పుష్కరిణిలో మూడుచుట్లు తిరిగి భక్తులకు అభయమిస్తారు. రెండవరోజు మార్చి 10వతేదీ సోమవారం సాయంత్రం రుక్మిణీసమేత శ్రీకృష్ణస్వామి తెప్పపై మూడు ప్రదక్షణలు విహరిస్తారు. మూడవరోజు 11వతేదీ నుండి 13వరకు స్వామివారు శ్రీదేవిభూదేవిసమేత మలయప్పస్వామి పుష్కరిణిలో భక్తులకు అనుగ్రహిస్తారు. చివరిరోజు 13వతేదీ ఏడుసార్లు తెప్పపై పుష్కరిణిలో విహరిస్తారు. ఈ సందర్భంగా మార్చి 9,10తేదీల్లో రెండురోజులు సహస్ర దీపాలంకారసేవ, 11,12,13తేదీల్లో ఆర్జితబ్రహ్మోత్సవం, సహస్రదీపాలంకార సేవలు రద్దయ్యాయి.

పట్టణ ప్రజల తాగునీటి పరిష్కారానికి రూ. 102 కోట్లు మంజూరు

గూడూరు, మార్చి 3, ప్రభాతవార్త

గూడూరు పట్టణ ప్రజల త్రాగు నీటి సమస్య శాశ్వత పరిష్కారం కొరకు 102 కోట్లు మంజూరు చేసిన ప్రధాన మంత్రి నరేంద్ర మోదికి , రాష్ట్ర ముఖ్యమంత్రి వర్యులు నారా చంద్రబాబునాయుడు కి, ఉప ముఖ్యమంత్రి కొణిదల పవన్ కళ్యాణ్‌కి, విద్యాశాఖ మంత్రి నారా లోకేష్‌కి శాసన సభ్యులు పాశిం సునీల్ కుమార్ కృతజ్ఞతలు తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గూడూరు పట్టణంకు కండలేరు జలాశయం నుండి 600 ఎంఎం, దయాతో జిఆర్‌పి పైప్ లైన్ వేసి నీటిని అందిస్తున్నామన్నారు. ఇది కూడా చంద్రబాబు నాయుడు చొరవతో గతంలో ఏర్పాటు చేసామని తెలిపారు. ఈ పైప్ లైన్ తరచూ పెద్ద పెద్ద లీకులు ఏర్పడి నీటి సమస్య ఏర్పడుతూ ఉండేదని, దీని వలన కొద్ది కాలము ప్రజలకు తక్కువ నీరు మాత్రమే అందించవలసి వచ్చేదన్నారు. ఈ విషయమై ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లగా అమృత పథకం కింద కేంద్ర ప్రభుత్వం, రాష్ట్ర ప్రభుత్వం 102 కోట్ల రూపాయలను మంజూరు చేసిందన్నారు. ఈ నిధులతో జిఆర్‌పి లైన్ ను డిఐ లైన్ గా కన్వెర్ట్ చేస్తారు. డిఐ లైన్ వలన రాబోయే రోజులలో ఎటువంటి ఇబ్బందులు లేకుండా ప్రజలకు త్రాగు నీటిని అందించవచ్చునని తెలిపారు. గత ప్రభుత్వంలో పట్టణంలో త్రాగు నీటి సమస్య ఎక్కువుగా ఉండేది, కూటమి ప్రభుత్వం ఏర్పడిన తరువాత పట్టణ ప్రజలకు త్రాగు నీటి సమస్య లేకుండా అందిస్తున్నామని తెలిపారు. గూడూరు పట్టణ ప్రజల త్రాగు నీటి శాశ్వత సమస్యకు అమృత పథకం కింద 102 కోట్ల రుపాయలు మంజూరు అయ్యిందన్నారు.

ప్రతి ఇంట్లో ఒక వ్యాపారవేత్త సిఎం లక్ష్యం

ఎంపీ దగ్గుమళ్ళ ప్రసాదరావు, కలెక్టర్ సుమిత్‌కుమార్‌లు

చిత్తూరు రూరల్, మార్చి 3 ప్రభాతవార్త:

కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వ పథకాలను సద్వినియోగం చేసుకుని ప్రతి ఇంట్లో ఒక వ్యాపారవేత్త తయారు కావాలని ఇదే ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు లక్ష్యం అని ఎంపీ దగ్గుమళ్ళ ప్రసాదరావు అన్నారు. సంతపేట ఆర్ఆర్ గార్డెన్‌లో సోమవారం యూనియన్ బ్యాంకు ఎంఎస్ఎంఇ మెగా ఔట్‌రీచ్ కార్యక్రమానికి ఎంపీ దగ్గుమళ్ళ ప్రసాదరావు, కలెక్టర్ సుమిత్‌కుమార్‌లు ముఖ్య అతిథులుగా హాజరయ్యారు. ఈ సందర్భంగా ఎంపీ దగ్గుమళ్ళ ప్రసాదరావు మాట్లాడుతూ జిల్లా అభివృద్ధిలో భాగంగా ఎంఎస్ఎంఇ ఔట్‌రీచ్ కార్యక్రమాలు నిర్వహిస్తున్నామని, జిల్లాలో ఇది వరకే ఎంఎస్ఎంఇకి సంబంధించి అవగాహన కార్యక్రమాలు నిర్వహించడం జరిగిందన్నారు. ఈ కార్యక్రమంలో భాగంగా కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల నుండి ఎలాంటి పథకాలు వున్నాయనే విషయంను ప్రజలకు వివరించి వాటిని పొందేవిధంగా చర్యలు తీసుకోవడం జరిగిందన్నారు. గ్రామీణ ప్రాంతాల్లో అవగాహన పెంచడానికి ప్రతి మండలానికి ఒకరు చొప్పున 31 మంది కో-ఆర్డినేటర్లను నియమించడం జరిగిందన్నారు. జిల్లాలో ఇప్పటి వరకు వెయ్యి దరఖాస్తులు అందాయని, ఎంఎస్ఎంఇకి సంబంధించి జిల్లాలో బ్యాంకుల ద్వారా రుణాలు తక్కువగా అడుగుతున్నారని, దీనికి కారణం వారికి సివిల్ స్కోర్ లేకపోవడమేనన్నారు. సిబిల్ స్కోర్ తనిఖీ లేకుండా లబ్దిదారులకు రుణాలు ఇచ్చే విధంగా చర్యలు తీసుకోవాలని యూనియన్ బ్యాంకు ఎండి, సిఇఓ, లీడ్ బ్యాంకు మేనేజర్లను ఎంపీ కోరారు. జిల్లాలో 4 లక్షల నిరుద్యోగులు వున్నారని వీరిలో అత్యధికులు ప్రక్క రాష్ట్రాలైన చెన్నై, బెంగళూరులకు వలస వెళ్ళాల్సి వస్తోందన్నారు. కలెక్టర్ సుమిత్‌కుమార్ మాట్లాడుతూ జిల్లాలో 20 లక్షల జనాభా వుందని, తెలంగాణ, గుజరాత్, మహారాష్ట్రలతో పోల్చితే ప్రజల ఆదాయం తక్కువగా వుందన్నారు. ప్రజల ఆదాయం పెంచడానికి కృషి చేయాలన్నారు. యూనియన్ బ్యాంకు ఎండి, సిఇఓ మాట్లాడుతూ చిన్న మధ్య తరహా వ్యాపారాలను ప్రోత్సహించడానికి ఎంఎస్ఎంఇ ఔట్ రీచ్ క్యాంపెయిన్ ద్వారా ఔత్సాహిక పారిశ్రామికవేత్తలకు రుణాల మంజూరులో ముందున్నామన్నారు. ముద్రా రుణాలు, లక్‌పత్ దీదీ, బ్యాంకు లింకేజీ రుణాలకు సంబంధించిన మెగా చెక్కులను లబ్దిదారులకు అందజేశారు. ఈ కార్యక్రమంలో యూనియన్ బ్యాంకు జిఎం భాస్కర్‌రావు, సంబంధిత అధికారులు, ఔత్సాహిక పారిశ్రామికవేత్తలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

రాక్‌మెన్ పరిశ్రమలో హైడ్రోజన్ ప్లాంట్

వర్చువల్ విధానం ద్వారా సిఎం ప్రారంభం రూ.వెయ్యి కోట్లు పెట్టుబడి:2వేల మందికి ఉపాధి

శ్రీకాళహస్తిరూరల్, మార్చి 3 ప్రభాతవార్త



తిరుపతి జిల్లాలోని శ్రీకాళహస్తి పట్టణానికి సమీపంలోని పాగాలి వద్ద రూ.వెయ్యి కోట్ల పెట్టుబడితో నిర్మించిన హీరో ఫ్యూచర్ ఎనర్జీస్ రాక్‌మెన్ అక్సిజన్ ప్లాంట్‌ను సోమవారం ముఖ్యమంత్రి నారాచంద్రబాబునాయుడు వర్చువల్ విధానం ద్వారా ప్రారంభించారు. సుమారు రెండు వేల మందికి ఉపాధి అవకాశం కల్పించబడుతుందని తెలిపారు. తిరుపతి జిల్లాలోని శ్రీకాళహస్తి నియోజకవర్గం పరిశ్రమల హబ్‌గా మారింది. ఏర్పేడు, శ్రీకాళహస్తి, తొట్టంబేడు మండలాలు పారిశ్రామిక కేంద్రాలుగా మారాయి. మొట్టమొదటి గ్రీన్ హైడ్రోజన్ బ్లెండింగ్ ప్లాంట్‌ను ముఖ్యమంత్రిఉండవల్ల నివాసం నుంచి ప్రారంభించారు. హీరో ఫ్యూచర్ ఎనర్జీస్ చేపట్టిన ఈ ప్రాజెక్టు పారిశ్రామిక అవసరాల కోసం పిఎన్టీ, ఎల్పీజీలతో గ్రీన్ హైడ్రోజన్ బ్లెంగింగ్‌కు సరికొత్త విధానాన్ని అనుసరిస్తుందని ముఖ్యమంత్రి అభినందించారు. ఈ సాంకేతిక కార్బన్ ఉద్గారాలను గణనీయంగా తగ్గిస్తుందని భారత దేశ శక్తి పరివర్తనకు కొత్త బెంచ్‌మార్క్‌ను నిర్దేశిస్తుందన్నారు. తిరుపతిలో ప్రవేశ పెట్టబడిన సేనకలబుల్ మోడల్‌ను ఆంధ్రప్రదేశ్‌లోనూ, ఇంకా దేశ వ్యాప్తంగా ఇతర పరిశ్రమల్లోనూ అనుకరించవచ్చునని వివరించారు. వెయ్యికోట్లతో ఏర్పాటు చ ఏసిన గ్రీన్ హైడ్రోజన్ ప్లాంట్ ద్వారా రెండు వేల మందికి ఉపాధి అవకాశం ఉంటుందని నిర్వాహకులు వివరించారు. ఏడాదికి 25 టన్నుల గ్రీన్ హైడ్రోజన్ ఉత్పత్తి చేస్తుందన్నారు. దీనిని ఏడాదికి 54టన్నులకు పెంచుకునే అవకాశం ఉందన్నారు. ఏడాదికి 206 టనునల కార్బన్ డై ఆక్సైడ్ ఉద్గారాల తగ్గింపుతో పాటు వాతావరణంలోకి ఏడాదికి 190 నుంచి 195 టన్నుల ఆక్సిజన్ విడుదల అవుతుందన్నారు. 8 నుంచి 10శాతం ఉద్గార తగ్గింపు సాధ్యమౌతుందని వివరించారు.

రాక్‌మెన్ ఆగమనం:

1960లో స్థాపించిన హీరో గ్రూప్‌లో భాగమైన రాక్‌మెన్ ఇండస్ట్రీస్ అల్యూమీనియం డైకాస్టింగ్ విభాగాలు ఆధునాతన కార్బన్ సంబంధిత ఆటో భాగాల తయారి దారు లూధియానా; హరిద్వార్, చెన్నై, బవాల్, సూరత్, వడదర తిరుపతి ప్లాంట్లతో రూ.2390కోట్లు వార్షికాదాయం కల్గి ఉందన్నారు. శ్రీకాళహస్తి 2012లో విస్తరించబడిందన్నారు. ఎలో స్పేస్ హై ఎండ్ ఆటోమోటివ్ రంగాల్లో ప్రవేశించింది. ఈ వర్చువల్ ప్రారంభోత్సవంలో హీరో ఫ్యూచర్ ఎనర్జీస్ ఎండి మరియు చైర్మెన్ రాహుల్ ముంజల్, సిఇఓ శ్రీవాత్సవ్ అయ్యర్, రాక్‌మెన్ ఎండి ఉజ్వల్ ముంజల్, సిఇఓ కౌసిక్ మున్నా ఓహ్మియం సిఇఓ ఆర్నే బాలంటైన్, తిరుపతి జాయింట్ కలెక్టర్ శుభం బన్సల్, శ్రీకాళహస్తి ఆర్‌డిఓ భాను ప్రకాష్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

సత్వరం ఉపాధ్యాయ సమస్యలు పరిష్కారం

- జిల్లా విద్యాశాఖ అధికారిని వరలక్ష్మీని కలిసి విన్నవించిన యుటిఎఫ్ నేతలు

చిత్తూరు రూరల్, మార్చి 3 ప్రభాతవార్త: ఉపాధ్యాయులు ఎదుర్కొంటున్న సమస్యలను సత్వరం పరిష్కరించడానికి చర్యలు తీసుకోవాలని జిల్లా విద్యాశాఖ అధికారి వరలక్ష్మీని యుటిఎఫ్ నాయకులు కోరారు. జిల్లా విద్యాశాఖ కార్యాలయంలోని డిఇఓ ఛాంబర్‌లో సోమవారం రాష్ట్ర యుటిఎఫ్ కార్యదర్శి జివి రమణ, జిల్లా అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు సోమశేఖర్ నాయుడు, ఎస్.మణిగండన్‌లు కలిసి ఉపాధ్యాయ సమస్యలపై వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా రాష్ట్ర యుటిఎఫ్ కార్యదర్శి జివి రమణ డిఇఓతో మాట్లాడుతూ జిల్లాలో స్కూల్ అసిస్టెంట్ స్పెషల్ ఎడ్యుకేషన్ సబ్జెక్టుకు అర్హత కల్గిన సెకండరీ గ్రేడ్ టీచర్లు ఎక్కువ మంది వున్నారని, వీరికి సంబంధించిన సీనియార్టీ జాబితా విడుదల చేయాలని కోరారు.

అలాగే వివిధ సబ్జెక్టుల్లో ప్రత్యేక ప్రతిభా వంతులకు పదోన్నతుల కోసం కేటాయించిన పోస్టుల భర్తీకి చర్యలు తీసుకోవాలని, డిఎస్సీ-2002 లాంగ్వేజ్ పండిట్ హిందీలుగా ఎంపికైన 19 మంది ఉపాధ్యాయులు, అలాగే 2005, 2006 సంవత్సరాల్లో నియామకం పొందిన వారికి డిఎస్సీ-2002 వారితో సమానంగా సీనియార్టీని కోర్టు ఉత్తర్వులు అనుసరించి కల్పించాలని కోరారు. అలాగే డిఎస్సీ 2002 అన్‌ట్రైన్డ్ వారందరికి కామన్ సీనియార్టీ తేదీగా 3 మార్చి 2003గా పరిగణించాలన్నారు. అలాగే 2008 డిఎస్సీ ద్వారా నియామకం కాబడిన ఉపాధ్యాయులం దరికీ జిల్లా వ్యాప్తంగా ఒకే పద్ధతిని అనుసరిస్తూ సీనియార్టీ జాబితాలో మార్పులు చేయాలన్నారు. అలాగే ఎస్ఎస్‌సి 2023 స్పాట్ వాల్యుయేషన్ రెమ్యునరేషన్ బకాయిలు ఇంకా పెండింగ్‌లో వున్నాయని వీటిని సత్వరం చెల్లించాలని కోరారు. జిల్లా విద్యాశాఖ అధికారి వరలక్ష్మీని కలిసిన వారిలో యుటిఎఫ్ నాయకులు రెడ్డప్పనాయుడు, రెహెనాబేగం, ఎస్పి భాషా, డి.ఏకాంబరం, ఎం.పార్థసారథి, కె.గణేష్‌కుమార్, వంశీకృష్ణ, కె.మోహన్‌రెడ్డి

చిత్తూరు డివిజన్

చిత్తూరు, గంగాధరనెల్లూరు, పూతలపట్టు, పలమనేరు, కుప్పం

పోలీసు గ్రీవెన్స్‌కు 46 సమస్యలు

చిత్తూరు రూరల్, మార్చి 3 ప్రభాతవార్త: ప్రజా సమస్యలను పరిష్కరించ ్డానికి ఎస్పీ మణికంఠ చందోలు జిల్లా పాత పోలీసు కార్యాల యంలో సోమవారం నిర్వహించిన పోలీసు ప్రజా ఫిర్యాదుల పరిష్కార వేదిక కార్యక్రమానికి జిల్లా ప్రజల నుండి 46 ఫిర్యా దులు అందాయి. ఈ ఫిర్యా దులను ప్రజల నుండి స్వీకరించిన ఎస్పీ మణికంఠ చందోలు క్షేత్ర స్థాయిలో పక్కాగా పరిశీలించి సమస్యలను సత్వరం పరిష్కరించాలని పోలీసు అధికారులను ఆదేశించారు. ఈ కార్యక్రమంలో ఎస్పీ మణికంఠ చందోలుతో పాటు చిత్తూరు డిఎస్పీ సాయినాథ్ పాల్గొని ప్రజల నుండి ఫిర్యాదులు స్వీకరించారు. ఈ కార్యక్రమంలో అత్యధికంగా భూతగాదాలకు సంబంధించి 12, భర్త వేధింపులు 8, ఆర్థిక లావాదేవిలు 6, కుటుంబ తగాదాలు 6, చీటింగ్ 3, చిన్న పాటి ఘర్షణలు 3, దారి, ఆస్తి తగాదాలు రెండేసీ సమస్యలు అందాయి.

సమస్యలు పరిష్కరించడానికి వేగవంతంగా చర్యలు

- మున్సిపల్ కమీషనర్ నరసింహప్రసాద్

చిత్తూరు రూరల్, మార్చి 3 ప్రభాతవార్త: ప్రజల నుండి ప్రజా ఫిర్యాదు పరిష్కార వేదిక కార్యక్ర మంలో అందిన సమస్యలను క్షేత్ర స్థాయిలో పరిశీలించి వేగవంతంగా పరిష్క రించాలని మున్సిపల్ కమీషనర్ నరసింహప్రసాద్ అధికా రులను ఆదేశించారు. మున్సిపల్ కార్పొరేషన్ కార్యాలయంలో సోమవారం మున్సిపల్ కమీషనర్ నరసింహప్రసాద్ ప్రజా ఫిర్యాదుల పరిష్కార వేదిక కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలోని ఎనిమిది సమస్యలను ప్రజలు కమీషనర్ దృష్టికి తీసుకువచ్చారు. వీటిని పరిశీలించిన కమీషనర్ సత్వరం క్షేత్ర స్థాయిలో సమస్యలను పరిష్కరించి పరిష్కరించాలని సంబంధిత అధికారులను ఆదేశించారు. ఈ కార్యక్రమంలో ప్రణాళిక విభాగంకు సంబంధించి 4, ఇంజనీరింగ్ విభాగం 2, పెన్షన్లకు సంబంధించి 2 సమస్యలు అధికారులకు అందాయి. ఈ కార్యక్రమంలో అసిస్టెంట్ కమీషనర్ ఎ.ప్రసాద్, ఎంహెచ్ఓ డాక్టర్ లోకేష్, ఎంఇ వెంకటరామిరెడ్డి, ఇతర సంబంధిత అధికారులు పాల్గొన్నారు.

మాలల సింహ గర్జన జయప్రదం చేయాలి

బంగారుపాళ్యం, మార్చి 3 ప్రభాతవార్త: ఈ నెల 23వ తేదీ తిరుపతి నగరంలో చేపట్టిన మాలల సింహ గర్జనను జయప్రదం చేయాలని ఎస్సీ వర్గీకరణ వ్యతరేక జెఎసి జిల్లా అధ్యక్షులు యనమల సుద ర్శన్ పిలుపునిచ్చారు. సోమ వారం స్థానిక అంబేద్కర్ భవన్ వద్ద మాలల సింహ గర్జన పోస్టర్‌ను ఆయన ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లా డుతూ ఎస్సీ వర్గీకరణపై సుప్రీంకోర్టు ఇచ్చిన తీర్పుకు వ్యతిరేకంగా మాలల సింహ గర్జన చేపట్టడం జరిగిందన్నారు. ఈ వర్గీకరణ వల్ల మాల కులస్తులకు తీవ్ర అన్యాయం జరుగుతుందన్నారు. రాష్ట్ర ప్రభుత్వం ఎస్సీ వర్గీకరణకు అనుకూలంగా వుండరాదని, వర్గీకరణ చేపట్టరాదని కోరారు. ఈ సమావేశంలో జిల్లా జెఎసి ఉపాధ్యక్షులు ధనశేఖర్, ప్రధాన కార్యదర్శి పూతలపట్టు ప్రభాకర్, సహాయ కార్యదర్శి చంద్రయ్య, మండల జెఎసి అధ్యక్షులు కృష్ణయ్య, నాయకులు రెడ్డప్ప, నవీన్, ఆరవింద్, పలువురు దళిత నాయకులు పాల్గొన్నారు.

మహిళా పోలీసులకు ఆరోగ్య పరీక్షలు

బంగారుపాళ్యం, మార్చి 3 ప్రభాతవార్త: అంతర్జాతీయ మహిళా దినోత్స వ వారోత్స వాల్లో భాగంగా సోమవారం గ్రామ సచివాలయం పరిధిలో పని చేస్తున్న మహిళా పోలీసులకు ఆరోగ్య పరీక్షలు నిర్వహించారు. స్థానిక ప్రభుత్వ సామాజిక ఆసుపత్రి నందు బంగారుపాళ్యం పోలీసు శాఖ ఆధ్వ ర్యంలో ఈ వైద్య పరీక్షలు చేపట్టా రు. మహిళా పోలీసుల ఆరోగ్య పరిరక్షణపై ప్రత్యేక దృష్టి పెట్టాలని ఇన్స్పెక్టర్ కత్తి శ్రీనివాసులు సూచించారు. అన్ని రంగాల్లో మహిళలు ముందుండాలని ఆ రీతిగానే పలువురు మహిళలు పోలీసు ఉద్యోగాల్లో చేరి విధులు నిర్వర్తిస్తున్నారన్నారు. ముఖ్యంగా రక్త పరీక్షలు, బిపీ, షుగర్ తదితర సంబంధిత వైద్య పరీక్షలను వైద్య సిబ్బంది చేపట్టారు. అనంతరం ఆసుపత్రి ఎదుట మహిళల ఐక్యతపై మహిళా పోలీసులు నినాదాలు చేశారు.

సమాజంలో లింగ సమానత్వం ముఖ్యం

తవణంపల్లె, మార్చి 3 ప్రభాతవార్త: సమాజంలో లింగ సమానత్వం ఎంతో ముఖ్యమని స్థానిక ఎస్సై చిరంజీవి అన్నారు. అంతర్జాతీయ మహిళా దినోత్స వం సందర్భాన్ని పురస్కరించుకుని ఈనెల 1 నుండి 8 వరకు జరుగుతున్న మహిళా సాధికారత వారోత్స వాలలో భాగంగా జిల్లా ఎస్పీ ఆదేశాల మేరకు సోమవారం తవణంపల్లె పోలీస్ స్టేషన్ పరిధిలోని తవణంపల్లె జడ్పీ ఉన్నత పాఠశాలలో సోమవారం జెండర్ ఈక్వాలిటీ అనే అంశంపై విద్యార్థినిలకు వ్యాసరచన పోటీలను నిర్వహించారు. అనంతరం విజేతలకు బహుమతులను ప్రధానం చేశారు. అలాగే ఈవ్‌టీజింగ్, గుడ్ టచ్, బ్యాడ్ టచ్, సైబర్ నేరాల గురించి విద్యార్థినిలకు వివరించారు. ఈకార్యక్రమంలో పాఠశాల హెచ్ఎం దేవవరాజులురెడ్డి, ఈజె.విజయకృష్ణారెడ్డి, స్థానిక పోలీసు సిబ్బంది పాల్గొన్నారు.

నేడు కుప్పంలో శ్రీ ప్రసన్న ఉబ్బమ్మ దేవర

కుప్పం, మార్చి 3 ప్రభాతవార్త కుప్పం పట్టణం పాతపేట బైపాస్ రోడ్ సమీపంలో ఉన్న దోభీఘాట్‌లో వెలసిన శ్రీ ప్రసన్న ఉబమ్మ అమ్మవారి దేవరను మంగళవారం నిర్వహిస్తున్నట్లు దేవర కమిటీ సభ్యులు తెలిపారు. ఈసందర్భంగా ఉదయం నాగమ్మ అమ్మవారికి అభిషేకం, చిన్నగంగమ్మ ఆలయంలో పూజ, గంగపూజ, మధ్యాహ్నం 12గంటలకు ఉబ్బదేవర పూజ, పొంగళ్లు, దీపారాధన, బాణవేడుకలు, అన్నదానం, సాయంత్రం 3గంటలకు అమ్మవారి జలాధివాసం కార్యక్రమాలు జరుగుతాయన్నారు. రజక కులస్తులు, స్థానిక ప్రజలు అధిక సంఖ్యలో హాజరు కావాలని కోరారు.

కాశీవిశ్వేశ్వరస్వామికి సోమవారం పూజలు

చౌడేపల్లి, మార్చి 3 ప్రభాతవార్త చిన్నకొండామర్రి సమీపంలోని విశాలాక్షీ సమేత కాశీవిశ్వేశ్వరస్వామికి సోమవారం విశేష పూజలు జరిగాయి. ఉదయాన్నే వేదపండితులచే అభిషేక ప్రియుడికి విశేషాభిషేకం, అలంకరణ గావించారు. వివిధ ప్రాంతాల నుంచి అధిక సంఖ్యలో భక్తులు తరలి వచ్చి అభిషేకార్చనల్లో పాల్గొన్నారు. ఆలయ నిర్మాణ దాత మనోహర్‌చే పవిత్ర తీర్థ ప్రసాదాలం దించారు.

జల్లికట్టు.. ఎడ్ల పోటీలు నిర్వహిస్తే కఠిన చర్యలు : డిఎస్పీ

కుప్పం, మార్చి 3 ప్రభాతవార్త

కుప్పం నియోజకవర్గంలో జల్లికట్టు, ఎడ్ల పోటీలు (మైలారుపండగ) నిర్వహణ నిషేధించామని అలా ఎవరైనా నిర్వహిస్తే క్రిమినల్ చర్యలు తీసుకుంటామని కుప్పం డిఎస్పీ పార్థసారథి తెలిపారు. కుప్పం సబ్ డివిజన్ పరిధిలో చట్టాన్ని ఉల్లంఘించి ఎక్కడ కానీ జల్లికట్టు, మైలారు పండగలు జరపరాదని అలా జరిపితే జంతు సంరక్షణ చట్టం కింద నిర్వాహకులు శిక్షార్హులవుతారన్నారు. ప్రజలు కూడా సహకరించాలని కోరారు.

శ్రీ కాశీనాధునికి విశేష పూజలు

పుంగనూరు రూరల్, మార్చి 3 ప్రభాతవార్త పట్టణం కోనేటి వద్ద వెలిసిన శ్రీ కాశీ విశ్వేశ్వర స్వామి ఆలయంలో సోమవారం సందర్భంగా విశేష పూజలు జరిగాయి. ఉదయాన్నే లింగానికి రుద్రాభిషేకాలు, ఫల పంచామృతాభిషేకాలు, అలంకరణ, బిల్వార్చనలు అర్చకులు సుబ్బయ్య దీక్షితులు రాము దీక్షితులు. నిర్వహించి ధూప దీప నైవేద్యాలను సమర్పించారు. తర్వాత భక్తులకు దర్శన భాగ్యం కలిపించారు. ఆలయానికి విచ్చేసిన భక్తులకు స్వామి వారి తీర్థ ప్రసాదాలను పంపిణీ చేశారు.



యధేచ్ఛగా తమిళనాడుకు అక్రమ రవాణా

- సరిహద్దుల్లో కన్పించని రెవెన్యూ, పోలీసు, అటవీశాఖ సిబ్బంది

పాలసముద్రం, మార్చి 3 ప్రభాతవార్త: పాలసముద్రం మండలం నుండి సరిహద్దు రాష్ట్రమైన తమిళనాడుకు అక్రమ రవాణా జోరుగా సాగుతుంది. పాలసముద్రం మండలం తమిళనాడు రాష్ట్రానికి సరిహద్దుగా వుండటంతో ఇక్కడి నుండి రేషన్ బియ్యం, ఇసుక, ఎర్రచందనం తదితరాలు యధేచ్ఛగా స్మగ్లింగ్ జరుగుతుంది. మండల సరిహద్దు ప్రాంతాల్లో నిఘా పెట్టాల్సిన రెవెన్యూ, పోలీసు, అటవీశాఖ అధికారులు అటువైపు కన్నెత్తిచూడకపోవడంతో అక్రమార్కులు యదేచ్ఛగా ఇక్కడి నుండి ఇతర రాష్ట్రానికి స్మగ్లింగ్ చేస్తూ లక్షల రూపాయలు ఆర్జిస్తున్నారు. మండల పరిధిలోని వనదుర్గాపురం పంచాయతీ తమిళనాడు రాష్ట్రానికి సరిహద్దులో వుంది. ఇక్కడి నుండి కేవలం 10 కిమీ దూరంలో తమిళనాడు రాష్ట్ర సరిహద్దు వుండటంతో ఈ దారి నుండి స్మగ్లర్లు ఎక్కువగా స్మగ్లింగ్ కార్యకలాపాలు నిర్వహిస్తుంటారు. నిఘా వుంచి కట్టుదిట్టమైన చర్యలు తీసుకోవాలని ఇప్పటికే పలుమార్లు ఆ ప్రాంత ప్రజలు ఇటు రెవెన్యూ, అటు పోలీసు, అటవీశాఖ అధికారులను కోరారు. అయితే అధికారులు నిమ్మకు నీరెత్తినట్లు వ్యవహరించడంతో స్మగ్లర్లు యధేచ్ఛగా అక్రమ రవాణా కొనసాగిస్తున్నారు. వనదుర్గాపురం నుండి ఆదివారం పట్టపగలు భారీ ఎత్తున ఎలాంటి అనుమతులు లేకుండా టేకు దుంగలను పెద్ద వాహనంలో అక్రమార్కులు తమిళనాడు రాష్ట్రానికి తరలించారు. ఎక్కడైనా ఒక చిన్న చెట్టు నరకాలన్నా అటవీ, రెవెన్యూ అధికారుల అనుమతి తప్పనిసరి. అయితే ఈ అధికారుల అనుమతి లేకుండానే పెద్ద ట్రాక్టర్ మొత్తంలో భారీ ఎత్తున టేకు దుంగలను పట్టపగలే అక్రమార్కులు తమిళనాడుకు తీసుకెళ్ళి పోయారు. ఈ విషయం వనదుర్గాపురంలో ఏర్పాటు చేసిన ఓ సిసి కెమెరాలో రికార్డు కావడంతో అధికారులు వీటి ఆధారాలతో ఎమైనా అక్రమార్కులపై చర్యలు తీసుకుంటారో! లేదో! చూడాల్సి వుంది.

అనాథ శవానికి అంత్యక్రియలు

వి.కోట, మార్చి 3 ప్రభాతవార్త స్థానిక యూనియన్ బ్యాంకు ఎదుట సోమవారం ఓ మతిస్థిమితం లేని వ్యక్తి మృతి చెంది ఉండడాన్ని స్థానికులు గుర్తించారు. విషయాన్ని పోలీసులకు తెలియజేశారు. గుర్తు తెలియని వ్యక్తి పట్టణంలో బిక్షాటన చేసేవాడని తెలిపారు. అతని తరపున ఎవరూ రాకపోవడంతో స్థానిక అన్నదాన సేవా సంఘం అధ్యక్షుడు వేణు అధ్వర్యంలో పోలీసులు, పంచాయతీ అధికారుల సమక్షంలో అంత్యక్రియలు నిర్వహించారు.

రైలుకింద పడి వ్యక్తి ఆత్మహత్య

కుప్పంరూరల్, మార్చి 3 ప్రభాతవార్త చెన్నై - బెంగళూరు మార్గమధ్యంలో మల్లానూరు - పచ్చూరు మధ్య ఉన్న రైలు మార్గంలో ఓ వ్యక్తి రైలు కి ందపడి ఆత్మహత్య చేసుకున్నట్లు రైల్వే పోలీసులు తెలిపారు. మృతుడు తమిళనాడురాష్ట్రం నాట్రంపల్లికి చెందిన సెల్వం చిన్న గౌండర్ (58)గా గుర్తించామన్నారు. మద్యంకు అలవాటుపడిన అతను జీవితంపై విరక్తి చెంది రైలు కిందపడి ఆత్మహత్య చేసుకున్నట్లు తెలిపారు. మృతదేహం గుర్తు పట్టలేని విధంగా చిన్నాభిన్నమైందన్నారు. ఈమేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు తెలిపారు.

లింగసమానత్వంపై వ్యాసరచన పోటీలు

శాంతిపురం, మార్చి 3 ప్రభాతవార్త మహిళా సాధికారత వారోత్స వాల్లో భాగంగా జిల్లా ఎస్పీ మణికంఠ చందోలు ఆదేశాల మేరకు సోమవారం రాళ్లబూదుగూరు ఎస్సై నరేష్ అధ్వర్యంలో తుమ్మిశి జడ్పీహైస్కూల్‌లో లింగ సమానత్వంపై వ్యాసరచన పోటీలు నిర్వహించారు. కార్యక్రమంలో ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

విద్యతో ఉజ్వల భవిష్యత్తు సాధ్యం

కల్లూరు, మార్చి 3, ప్రభాతవార్త విద్యతో ఉజ్వల భవిష్యత్తు సాధ్యమవుతుందని తాసిల్దార్ జయసింహ అన్నారు. పులిచెర్ల జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో 10వ తరగతి విద్యార్థులకు పరీక్షల సందర్భంగా సాఫ్టేర్ ఇంజనీర్ దిలీప్ విద్యా సామాగ్రిని అందజేశారు ఈ సందర్భంగా తాసిల్దార్ జయసింహ మాట్లాడుతూ విద్యార్థులు ఒక లక్ష్యాన్ని ఏర్పరచుకొని ఆ దిశగా క్రమశిక్షణ మంచి నడవడికతో విద్యను అభ్యసించాలని అప్పుడే తాము కోరుకున్న భవిష్యత్తు వారి చేతుల్లో ఉంటుందని అన్నారు ఆస్తులు అంతస్తులు కరిగిపోతాయి కానీ. విద్య తరగని సంపదని ఈ విషయాన్ని విద్యార్థులు గ్రహించి విద్యను అభ్యసించి తల్లిదండ్రులకు మంచి పేరు తీసుకురావాలని అన్నారు. ఈ కార్యక్రమంలో ఎంఈఓలు సిద్ధరామయ్య, పోకల తాతయ్య, ఇన్చార్జి హెచ్ఎం రేవతి, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

పాల ఉత్పత్తులు, వినియోగంపై విద్యార్థులకు అవగాహన

యర్రావారిపాలెం, మార్చి 3, ప్రభాతవార్త: తిరుపతికి చెందిన శ్రీజ కంపెనీ, జైకా సమస్థ ఆధ్వర్యంలో మట్టువారిపల్లి, యర్రావారిపాలెం హైస్కూల్ విద్యార్థులకు పాల ఉత్పత్తులు, వినియోగంపై అవగాహన నిర్వహించారు. ఈ సందర్భంగా పిఐబి ప్రజెక్టర్ కేశవ విద్యార్థులను ఉద్దేశించి మాట్లాడుతూ పాల ఉత్పత్తులు, పాల వినియోగంపై ప్రతి ఒక్కరు అవగాహన కలిగి ఉండాలని కోరారు. అనంతరం విద్యార్థులకు క్విజ్ పోటీలను ఏర్పాటు చేశారు. మొదటి మూడు స్థానాల్లో గెలిచిన విద్యార్థులకు మిల్టన్ వాటర్ బాటిల్స్ బహుమతిగా ఇవ్వడం జరిగిందన్నారు. కార్యక్రమంలో పాల్గొన్న విద్యార్థులందరికీ శ్రీజ క్యారీ బ్యాగ్స్ ఇవ్వడం జరిగిందని తెలిపారు. ఈ కార్యక్రమంలో భాకరాపేట ఏరియా మేనేజర్ భాస్కర్ రెడ్డి, సూపర్వైజర్ చిరంజీవి, ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు.

రాష్ట్ర గ్రంథాలయం ఛైర్మెన్‌ను కలసిన ఇర్షాద్

రొంపిచెర్ల, మార్చి 3, ప్రభాతవార్త: టీడీపీ రాష్ట్ర కార్యదర్శి, రాష్ట్ర గ్రంథాలయం ఛైర్మెన్ గోనుగుంట్ల కోటేశ్వరరావు ను దివ్యాంగుల విభాగం చిత్తూరు జిల్లా అధ్యక్షుడు షేక్ ఇర్షాద్, దివ్యాంగులు విభాగం రాష్ట్ర అధికార ప్రతినిధి దాది శ్రీనులు మర్యాదపూర్వకంగా కలిశారు. ఆయనకు శాలువాలు కప్పి ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ దివ్యాంగులు, విభిన్న ప్రతిభావంతులు చాలా ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని అన్నారు. రాష్ట్రంలోని విభిన్న ప్రతిభావంతులు ఎదుర్కొంటున్న సమస్యలను రాష్ట్ర ముఖ్యమంత్రి దృష్టికి తీసుకువెళ్లాలని కోరారు. ప్రభుత్వం ప్రత్యేక ప్రతిభావంతులకు ఇచ్చే రుణాలు మంజూరుకు కృషి చేయాలన్నారు. అలాగే రాష్ట్ర తెలుగు యువత అధ్యక్షుడు శ్రీరామ్ చిన్నబాబును కూడా కలిశారు. ఈ కార్యక్రమంలో దివ్యాంగుల విభాగం పుంగనూరు ఇన్చార్జి మహ్మదలీ, దివ్యాంగుల సంఘం మండల

ఫిర్యాదుల పరిష్కారంకు సమయం కేటాయించాలి

- కడ పి.డి. వికాస్ మర్మత్

కుప్పం, మార్చి 3 ప్రభాతవార్త ప్రజల నుంచి వచ్చే ఫిర్యాదుల పరిష్కారంకు అధికార యంత్రాంగం రోజుకు అర్ధగంట సమయం కేటాయించాలని కడ ప్రాజెక్ట్ డైరెక్టర్ వికాస్ మర్మత్ ఆదేశించారు. సోమవారం స్థానిక మండల కార్యాలయంలో నియోజకవర్గస్థాయి ప్రజా సమస్యల పరిష్కార వేదిక (పిజిఆర్ఎస్) కార్యక్రమంను నిర్వహించారు. ఈసందర్భంగా రెవెన్యూసమస్యలపై 20, సర్వే3, ఇతర శాఖలకు సంబంధించి 5 వినతులను ప్రజలు పి.డి.కి. అందించారు. అలాగే ఎంకెపురం చెరువును కొంతమంది ఆక్రమించారని తెదేపా నేత ఉయ్యాల జయరాంరెడ్డి, గ్రామస్తులు పిడికి ఫిర్యాదు చేయగా మంగళవారం చెరువును క్షేత్రస్థాయిలో పరిశీలిస్తామని పి.డి. తెలిపారు. అనంతరం అధికారులతో జరిగిన సమావేశంలో పి.డి. మాట్లాడారు. అధికారులు ప్రజల సమస్యల పరిష్కారం ఏస్థాయిలో ఉందో తెలియజేయాల్సిన బాధ్యత ఉందన్నారు. ఆయా ప్రభుత్వ శాఖల పరిధిలో వచ్చే ఫిర్యాదులను శాఖల వారీగా అందిస్తున్నట్లు చెప్పారు. సమస్యల పరిష్కారంపై తాను చెబితేనే కాకుండా అధికారులు కూడా స్వయంగా పరిష్కరించేందుకు కృషి చేయాలన్నారు. మంచినీటి సమస్య ఉత్పన్న ం కాకుండా అధికారులు చర్యలు చేపట్టాలన్నారు. అవసరమైన మేర కొత్తబోర్లకు ప్రతిపాదనలు, ఇతర అభివృద్ధి పనులకు ప్రతిపాదనలు సిద్ధం చేయాలని ఆర్‌డబ్ల్యుఎస్, పిఆర్‌డిఇలను ఆదేశించారు. సిఎం చంద్రబాబునాయుడు చొరవతో త్వరలోనే కుప్పానికి కొత్తగా పరిశ్రమలు రానున్నాయని చెప్పారు. కార్యక్రమంలో డిఇలు గురవారెడ్డి, పురుషోత్తం, సుబ్రమణ్యం, ప్రభాకర్, తహశీల్దార్ చిట్టిబాబు, వివిధ శాఖల అధికారులు పాల్గొన్నారు.

కాణిపాకం ఆలయానికి లక్ష విరాళం

కాణిపాకం, మార్చి 3 ప్రభాతవార్త: కాణిపాకం శ్రీవరసిద్ధి వినాయకస్వామివారి దేవస్థానంలో అమలవుతున్న వివిధ అభివృద్ధి పథకాలకు ఓ భక్తుడు సోమవారం లక్ష రూపాయలను విరాళంగా అందజేశారు. ఈమేరకు చిత్తూరుకు చెందిన దీక్షిత్ అనుదీప్ అనే భక్తుడు దేవస్థానంలో అమలవుతున్న శాశ్వత నిత్యాన్నపథకానికి 50,116 రూపాయలను, శ్రీసిద్ధి వినాయక గోసంరక్షణ ట్రస్ట్‌కు 30,116 రూపాయలను విరాళంగా అందించారు. ఈమొతాన్ని దాత కుటుంబసభ్యులతో కలసి ఆలయ సూపరెండెట్ కోదండపాణి, టెంపుల్ ఇన్స్పెక్టర్ బాలాజినాయుడులకు అందజేశారు. దాతలకు ఆలయ సంప్రదాయం ప్రకారం స్వామివారి ప్రత్యేక దర్శనం కల్పించి తీర్థ, ప్రసాదాలను అందజేశారు. ఈకార్యక్రమంలో దాత కుటుంబసభ్యులు పాల్గొన్నారు.

రొంపిచెర్లలో వినికిడి దినోత్సవ ర్యాలీ

రొంపిచెర్ల, మార్చి 3, ప్రభాతవార్త: వినికిడి దినోత్సవం సందర్భంగా రొంపిచెర్లలో డాక్టర్ వినయ్ ఆధ్వర్యంలో పురవీధులలో ర్యాలీ నిర్వహించారు. ప్రపంచ వినికిడి దినోత్సవం సందర్భంగా ప్రాథమిక ఆరోగ్య కేంద్రం నుండి ఆరోగ్య సిబ్బంది, ప్రజలతో కలసి ర్యాలీ నిర్వహించారు. ఆయన మాట్లా డుతూ ప్రజలు మనస్తత్వాలు మార్చుకొని అందరూ చెవులు సంరక్షించుకోవాలి అన్నారు. అధిక శబ్దాలను వినడం వలన చెవుడు వచ్చే ప్రమాదం ఉందన్నారు. ఇయర్ ఫోన్స్, సౌండ్ బాక్సులు ఎక్కువ శబ్దాలు వచ్చేలా పెట్టుకొని వాడడం చెవుడు వచ్చే ప్రమాదం ఉందన్నారు. చెవులు సక్రమంగా వినవడకపోతే క్రమం తప్పకుండా పరీక్షలు చేసుకోవాల్సి వస్తుందన్నారు. అధిక శబ్దాలు వచ్చే ఫ్యాక్టరీలలో పనిచేసేవారు వినికిడి లోపాన్ని రానివ్వకుండా చేసుకునేందుకు ప్రవర్తనను మార్చుకోవాలన్నారు. డాక్టర్ అనుమతి లేనిదే ఎటువంటి మందులు వాడరాదని సూచించారు. ఈ కార్యక్రమంలో మండల ఆరోగ్య విద్యాధికారి రాజేశ్వరి, హెల్త్ సూపర్ వైజర్ పంకజ, ఎంఎల్‌హెచ్‌పీలు, ఆరోగ్య కార్యకర్తలు, ఆశ కార్యకర్తలు తదితరులుపాల్గొన్నారు.

ఘనంగా శ్రీ ఇరుగులమ్మ ఉత్సవాలు

శాంతిపురం, మార్చి 3 ప్రభాతవార్త మండలంలోని రంగేపల్లి వద్ద వెలసిన శ్రీ ఇరుగులమ్మ ఆలయ ది ్వతీయ వార్షికోత్స వాన్ని ఘనంగా జరిపారు. సోమవారం ఆలయంలో ప్రత్యేక పూజల అనంతరం అమ్మవారి ఉత్స వాన్ని ఊరేగించారు. అన్నదాన కార్యక్ర మం జరిపారు. భక్తులు అధిక సంఖ్యలో హాజరయ్యారు.

తెదేపా మహిళా కార్యకర్త మృతి. నేతల సంతాపం

రామకుప్పం, మార్చి 3 ప్రభాతవార్త మండలంలోని ఆవులకుప్పంకు చెందిన తెదేపా మహిళా కార్యకర్త ఓగు మునిరత్నం భార్య పుష్పలత అనారోగ్యంతో మృతి చెందింది. విషయం తెలుసుకున్న రాష్ట్ర ఆర్గనైజింగ్ కార్యదర్శి డా॥ బిఆర్ సురేష్‌బాబు గ్రామానికి చేరుకుని ఘన నివాళులు అర్పించారు. కుటుంబీకులకు సానుభూతి తెలిపారు. కార్యక్రమంలో నేతలు మునస్వామి, ఆనందరెడ్డి, నరసింహులు, కన్నన్, సుబ్రమణ్యం, త్యాగరాజు, వెంకటాచలం, రఘు, మురళి, నాగరాజు, బాలాజీ పాల్గొన్నారు.

తిరుపతి డివిజన్

ప్రభుత్వ పాలిటెక్నిక్ పూర్వ విద్యార్థుల సమ్మేళనం

పుత్తూరురూరల్, మార్చి 3 ప్రభాతవార్త: పుత్తూరు మండలం పిళ్లారిపట్టు ప్రభుత్వ పాలిటెక్నిక్ కళాశాలలో మెకానికల్ ఇంజనీరింగ్ విద్యార్థుల సమ్మేళనం ప్రిన్సిపాల్ ఎస్.వి.కుమార్ ఆధ్వర్యంలో మెకానికల్ ఇంజనీరింగ్ విభాగాధిపతి ఏ.సి.కిషోర్ కుమార్, అధ్యాపకుల బృందం సారథ్యంలో నిర్వహించడం జరిగింది. అనంతరం ప్రిన్సిపాల్ మాట్లాడుతూ 2008 నుంచి 2021 వరకు పాలిటెక్నిక్ చదువుకున్న మెకానికల్ విద్యార్థులు సమూహంగా కొత్త కళాశాల వేదికగా కలుసుకోవడం సరిపడ తరగతి గదులు లేక మధ్యాహ్నం నుంచి తరగతి గదులు నిర్వహించామని గుర్తు చేసుకున్నారు. బెంచిలు లేని సమయంలో మన కళాశాలలో పని చేస్తున్న సీనియర్ ఇన్‌స్పెక్టర్లు విరాళంగా బెంచిలు తయారు చేసి ఇచ్చారని తెలిపారు. ఈ కార్యక్రమాన్ని ప్రతి ఏటా నిర్వహించాలని తెలియజేశారు. పలువురు మాట్లాడుతూ ఈ కళాశాల పిళ్లారిపట్టులో ఏర్పాటు చేయడానికి కృషి చేసిన, భార్గవ్, కిషోర్ కుమార్‌ను కొనియాడారు. పూర్వ విద్యార్థులు మాట్లాడుతూ అప్పటి అనుభవాలను గుర్తు చేసుకుంటూ అధ్యాపకులను సన్మానించి జ్ఞాపికలను అందించారు. కార్యక్రమంలో ముఖ్య అతిథులుగా వివిధ కళాశాలలో నుంచి కె.వేణుగోపాల్, ఎన్ఎం ముత్తుకుమార్, శరత్ రాఘవేంద్ర బాబు, హరిప్రసాద్, కళాశాల హెచ్‌వోడీఎస్ వేయులాధ ఆచారి, సుగుణ, ఏవో హనుమం

తిరుపతి డివిజన్

పనుల్లో నాణ్యత చేయకపోతే కఠిన చర్యలు : డ్వామా పీడీ

కేవీబీపురం, మార్చి 3 ప్రభాతవార్త: మండలంలోని గుంటిపేడు పంచాయతీలో ఎన్ఆర్ఈజీఎస్ తరపున జరుగుతున్న మేకల షెడ్లు నిర్మాణాన్ని కోవనూరు పంచాయతీలో ఫారం ఫండ్ నిర్మాణాలను కొత్తూరు పంచాయతీలో సీసీ రోడ్ల నిర్మాణాలను జిల్లా డ్వామా పీడీ శ్రీనివాసులు, ఎంపీడీవో రాధారాణి, ఏపీవో కుమారస్వామి ఫీల్డ్ అసిస్టెంట్లు టెక్నిక్ అసిస్టెంట్లు తదితరులతో డ్వామా పీడీ సోమవారం పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మండలంలో ఎన్ఆర్ఈజీఎస్ పనుల్లో నాణ్యత లోపించకూడదని అభివృద్ధి పనులు చేయాలని అర్హత కలిగిన అందరికి పనులు కల్పించాలని పనుల్లో ఎలాంటి పొరపాట్లు జరిగిన సంబంధిత అధికారులపై వేటు తప్పదని పీడీ హెచ్చరించారు. జాతీయ ఉపాధిహామీ పథకం పేదల కొరకు నిర్ణయించిందని పంచాయతీల్లో అభివృద్ధి పనులు చేసుకుంటూ వారికి పనులు కల్పించడమే ధ్యేయమని అటువంటి పథకాన్ని అందరూ బాధ్యత వహించాలని చేసిన ఆయనతో ఉన్న వారందరికి సూచించారు. ఈ సందర్భంగా తెలుగుదేశం పార్టీ మండల అధ్యక్షులు బీసపత్రి రామానుజన్ నాయుడు, జిల్లా రైతు విభాగ అధ్యక్షుడు కనపర్తి గోపినాథ్‌రెడ్డి, ఫీల్డ్ అసిస్టెంట్లులు పాల్గొన్నారు.

రాజ్యాంగబద్ధంగా పరిపాలనే లక్ష్యం

బుచ్చినాయుడు కండ్రిగ, మార్చి 3 ప్రభాతవార్త: డాక్టర్ బీఆర్ అంబేడ్కర్ భారత రాజ్యాంగ ప్రకారం స్వాతంత్ర్య భారతదేశంలో పరిపాలన సాగించడం వైసీపీ మండల పార్టీ అధ్యక్షుడు కె.మణినాయుడు ఒక ప్రకటనలో తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాజ్యాంగ బద్ధంగా ముఖ్యమంత్రిగా ప్రమాణ స్వీకారం చేసిన చంద్రబాబునాయుడు వైసీపీ పార్టీ నాయకులను అభివృద్ధి పనులకు దూరంగా ఉంచడం ఖండిస్తున్నామన్నారు. చంద్రబాబు అదే గత వైసీపీ హయాంలో కుల, మత, ప్రాంత, పార్టీ అని తేడా లేకుండా అర్హులైన ప్రతి ఒక్కరికి ఇచ్చిన ఘనత వైసీపీ పార్టీదేనని తెలియజేశారు.

స్టడీ మెటీరియల్ వితరణ

పాకాల, మార్చి 3 ప్రభాతవార్త: పాకాల మండల పరిధిలోని ప్రభుత్వ విద్యా సంస్థలకి ఎమ్మెల్యే పులివర్తి నాని తన నియోజకవర్గం నందు సోమవారం 10వ తరగతి చదువుతున్న విద్యార్థులకు పరీక్ష రాయుటకు కావలసిన మెటీరియల్స్ కిట్ ఉచితంగా ఇవ్వడం జరిగిందని ఈ సందర్భంగా వేమాని రఘునాథ నాయుడు తెలియజేశారు. అందులో భాగముగా పాకాల మండలంలోని పాకాల, దావలచెరువు, మొగారాల,ఓడ్డేపల్లి, గాదంకి, ఓబుళ శెట్టి వారిపల్లి గ్రామాలలోని ఉన్నత పాఠశాలలో ఈ సంవత్సరం 10వ తరగతి విద్యార్థులకు ఎన్డీఏ కూటమి నాయకుల చేతుల మీదుగా స్టడీ మెటీరియల్ అందజేశారు.

ప్రిన్సిపల్‌గా బాధ్యతలు చేపట్టిన రమేష్ కుమార్

పాకాల, మార్చి 3 ప్రభాతవార్త: పాకాల మండలం స్థానిక ప్రభుత్వ డిగ్రీ కళాశాల నూతన ప్రిన్సిపల్‌గా సోమవారం ఆంగ్ల అధ్యాపకులు ఎస్ వి డాక్టర్ రమేష్ కుమార్ నియమితులయ్యారు. ఈ మేరకు కళాశాల విద్యా డైరెక్టర్ నారాయణ భరత్ ఆదేశాలు జారీ చేశారు. నవంబరు 2024 సంవత్సరం ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ముఖ్యమంత్రి విద్యాశాఖమంత్రి చేతుల మీదుగా రమేష్ కుమార్ ఉత్తమ అధ్యాపక పురస్కారాన్ని కూడా అందుకున్నారు. నూతన ప్రిన్సి పల్‌గా బాధ్యతలు చేపట్టిన డాక్టర్ రమేష్ కుమార్‌ను కళాశాల అధ్యాపకులు సత్కరించి సన్మానించారు.

పదవ తరగతి ఎగ్జామ్ కిట్ పంపిణి

పాకాల, మార్చి 3 ప్రభాతవార్త : పాకాల మండల పరిధిలోని ప్రభుత్వ విద్యా సంస్థలకి ఎమ్మెల్యే పులివర్తి నాని తన సొంత నిధులతో నియోజకవర్గము నందు సోమవారం రోజున 10వ తరగతి చదువుతున్నటువంటి అందరి విద్యార్థులకు పరీక్షలు బాగా రాసి మంచి మార్కులు సాధించాలని పిల్లలు పరీక్షలు రాయుటకు కావలసిన మెటీరియల్స్ కిట్ ఉచితముగా ఇవ్వడం జరిగినది అని ఈ సందర్భంగా వేమాని రఘునాథ నాయుడు తెలియజేశారు.

వేదాంతపురం జంక్షన్ వద్ద హేవీ భారీ కేడ్లు

తిరుపతిరూరల్, మార్చి3 ప్రభాతవార్త: హైవేలో రోడ్డు ప్రమాదాలు నివారణకు వేదాంతపురం జంక్షన్ వద్ద 4 హేవీ భారీ కేడ్లు ఏర్పాటు చేసినట్లు తిరుపతి రూరల్ పోలీసుస్టేషన్ సి.ఐ.చినగోవిందుడు తెలిపారు. జిల్లా ఎస్పీ హర్షవర్ధన్ ఆదేశాల మేరకు చిత్తూరు-నాయుడుపేట జాతీయ రహదారిలో ఇటీవల జరిగిన రోడ్డు ప్రమాదాలను దృష్టిలో పెట్టుకుని ఈ నిర్ణయం తీసుకున్నట్లు తెలిపారు. అలాగే ట్రాఫిక్ రూల్స్‌ను ఉల్లంఘిస్తూ అపోజిట్‌లో వాహనాలు నడుపుతున్న వాహనాలను సీజ్ చేసినట్లు తెలిపారు. అందులో ఒక జెసిబి, 6కార్లు, 17ద్విచక్రవాహనాలను సీజ్ చేసినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో ట్రైనీ ఎస్సీ హేమంత్, ఎస్‌డిపిఓ దస్తగిరి,ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

గుర్తు తెలియని వాహనం ఢీ కొని వ్యక్తి మృతి

తొట్టంబేడు, మార్చి 3 ప్రభాతవార్త : నిర్మాణాలు చేపట్టారే కానీ సూచిక బోర్డులు ఏర్పాటు చేయకపోవడంతో వియ్యంపల్లికి సర్కిల్ తిత్య ప్రధానాలకు గురవుతోంది. కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు ట్రాఫిక్ నియంత్రణ కోసం ఓ భారీ కంపెనీకి టెండర్లు పిలిచి కోట్లు రూపాయలు నిధులు వెచ్చించి హైవేలు నాలుగు లైన్ల రోడ్డు ఏర్పాటు చేసిన సూచిక బోర్డులే లేకపోవడం బాధాకరమణి బాధితులు వాపోతున్నారు. రోజు సంఘట రెండో పట్టణ పోలీసు స్టేషన్ పరిధిలో జరగుతుంది. పోలీసు అధికారులు కానీ పట్టించుకోవకపోవడం శోచనీయం. సోమవారం టుటౌన్ పరిధిలో వియ్యంపల్లి సర్కిల్ వద్ద గుర్తు తెలియని వాహనం డీకొనిన ఓవ్యక్తి మృతిచెందాడు, పోలీసులు కేసు నమోదు చేసి దరాయప్పు చేస్తున్నారు.

నేడు వర్సిటీలు,డిగ్రీ కళాశాల బంద్‌కు పిలుపు

తిరుపతి విద్య,మార్చి 3 ప్రభాతవార్త :యువగళం పాదయాత్రలో మంత్రి లోకేష్ ఇచ్చిన హామీలను అమలు చేయాలని,ఏపీ పీజీ సెట్ కామన్ ఎంట్రన్స్ పరీక్షను రద్దు చేయాలని కోరుతూ మంగళవారం తిరుపతి జిల్లా విద్యార్థి సంఘాల ఐక్య వేధిక బంద్ కు పిలుపునిచ్చింది. విద్యార్థి సంఘాల ఐక్యవేధిక ఆధ్వర్యంలో జిల్లా వ్యాప్తంగా ప్రైవేటు,ప్రభుత్వ డిగ్రీ కళాశాలలు, యూని వర్సిటీలు మూసివేసి నిరసన వ్యక్తం చేస్తున్నట్లు సోమవారం ఒక ప్రకటనలో వెల్లడించారు.

దూర విద్యావిభాగ సంచాలకుడుగా రమేష్ బాబు

తిరుపతి విద్య, మార్చి 3 ప్రభాతవార్త : ఎస్వీ యూనివర్సిటీ దూర విద్యా విభాగ సంచాలకుడుగా ఆచార్య ఊకా రమేష్ బాబును నియమించారు.ఆ మేరకు వీసీ ఆచార్య అప్పారావు, రిజిస్ట్రార్ ఆచార్య భూపతినాయుడు చేతుల మీదుగా ఆయన నియామక పత్రాన్ని అందుకున్నారు.ఈ సందర్భంగా రమేష్ బాబు మాట్లాడుతూ దూరవిద్య పరీక్షలను త్వరగా నిర్వహించాలని ఉన్నతాధికారులు ఆదేశించారన్నారు. ఆయనను వర్సిటీ ఆచార్యులు ఎన్ సి.రాయుడు,కిశోర్,పిసి వెంకటేశ్వర్లు,ప్రయాగ, కోఆర్డినేటర్ హరికృష్ణ యాదవ్, ఆనంద గౌడ్, గాలం దయ సాగర్ తదితరులు శుభాకాంక్షలు తెలిపారు.

ఇంటి పట్టాల మంజూరు చేయండి

బుచ్చినాయుడుకండ్రిగ, మార్చి3 ప్రభాతవార్త: ఇంటి స్థలాలు కేటాయించి పట్టాలు మంజూరు చేయాలని కనమనంబేడు గ్రామస్తులు తహసీల్దార్‌కి ఫిర్యాదుల దినోత్సవం సందర్భంగా సోమవారం కనమనంబేడు గ్రామస్తులు ఇంటి స్థలాలు కేటాయించి పట్టాల మంజూరు చేయాలని తహసీల్దార్‌కి విన్నవించారు. తహసీల్దార్ స్పందిస్తూ ఈ స్థలాల కోసం దరఖాస్తు చేసుకున్న వారి వివరాలను పూర్తి స్థాయిలో పరిశీలించి అర్హులైన వారిని గుర్తించి నివేదికనుపై స్థాయి అధికారులకు పంపించిన తరువాత వారి ఆదేశాల మేరకు లబ్ధిదారులు గుర్తించడం జరుగుతుందని తెలియజేశారు. కార్యక్రమంలో మండల రెవెన్యూ ఇన్‌స్పెక్టర్ మించల నల్లయ్య, వీఆర్‌వో పాల్గొన్నారు.

మాధవయ్య నిజాయితీ!

శ్రీకాళహస్తి,మార్చి 3 ప్రభాతవార్త : శ్రీకాళహస్తీశ్వరుని సన్నిధికి సోమవారం తొట్టంబేడు మండలం కొత్తకండ్రిగ గ్రామానికి చెందిన ప్రేమ్‌కుమార్ వచ్చి స్వామి అమ్మవార్లను దర్శించుకున్నారు. ఎక్కడో ఆయన తన చేతిలోని మూడు సవర్ల బంగారు బ్రాస్లేట్‌ను పొగొట్టుకున్నారు. దీని విలువ సుమారు రూ.2లక్షలు ఉంటుందని బాధితులు పేర్కొన్నారు. అయితే ఆలయంలో పారిశుద్ధ్య విభాగంలో పనిచేస్తున్న సి.మాధవయ్యకు దొరికింది. కానిస్టేబుల్ రవి బాధితుడు ప్రేమ్‌కుమార్‌కు అందించారు. దాంతో ప్రేమ్‌కుమార్ స్వీపర్‌సేవలను కొనియాడారు.

వేర్వేరు చోరీల్లో ఇద్దరు అరెస్ట్...బంగారం రికవరీ

పుత్తూరు, మార్చి 3 ప్రభాతవార్త : పుత్తూరు రూరల్ పోలీస్ సర్కిల్ పరిధిలోని నారాయణవనం మండలంలో గత నెలలో జరిగిన రెండు వరుస దొంగతనాలకు సంబంధించి సిఐ జి.రవీంద్ర ఆధ్వర్యంలో ఎస్ఐ కె.రాజశేఖర్ బృందం సోమవారం ఒక వ్యక్తిని అరెస్ట్ చేసి అతని నుంచి 44 గ్రాముల బంగారం, ఒక వెండి మొలతాడు, నగదు రూ. 80,000 వేలు స్వాధీనం చేసుకున్నారు. అలాగే పుత్తూరు పట్టణంలో గత నెలలో జరిగిన ఒక బంగారు చైన్ స్నాచింగ్ కేసుకు సంబంధించి మరొక వ్యక్తిని అరెస్ట్ చేసి అతని నుంచి 32 గ్రాముల బంగారు గొలుసును సిఐ కె.వి.సురేంద్రనాయుడు ఆధ్వర్యంలో ఎస్ఐ ఓబయ్య రికవరీ చేశారు.డిఎస్పీ జి.రవికుమార్ సోమవారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో వివరాలు తెలిపారు.

నారాయణవనంలో :

గత నెల ఒకటో తేదీన నారాయణవనం మండలం జగనన్న కాలనీలో నివశించే బి.ఆర్.నవీన్‌ప్రకాశ్ తన ఇంటికి తాళం వేసి ఉదయం తొమ్మిది గంటలకు బయటకు వెళ్లి తిరిగి రాత్రి ఏడున్నర గంటలకు ఇంటికి వచ్చి చూడగా గుర్తు తెలియని వ్యక్తులు ఇంట్లో బీరువా పగలగొట్టి రూ. 45 వేల రూపాయలు, 13 గ్రాముల బంగారు ఆభరణాలు, 270 గ్రాముల వెండి నగలు, ఒక టైటానిక్ వాచ్ దొంగిలించారు. అలాగే గత నెల 17వ తేదీన నారాయణవనం టౌన్ తేరు వీధిలో నివశించే ఎం.అమరావతి తన అక్క కొడుకు నామకరణోత్సవానికి ఇంటికి తాళం వేసుకుని వెళ్లారు. అదే రోజు రాత్రి 12గంటల సమయంలో గుర్తు తెలియని వ్యక్తులు ఇంట్లో చొరబడి బీరువా పగలగొట్టి మొత్తం 44 గ్రాముల బంగారు ఆభరణాలు చోరీ చేశారు. ఈ దొంగతనాలకు సంబంధించి పోలీసులు తమ విచారణలో భాగంగా అందిన సమాచారం మేరకు సోమవారం ఉదయం నారాయణ వనం మండలంలోని పుత్తూరు-ఊతుకోట బైపాస్ రోడ్డులో సంచరిస్తున్న మండలంలో దిగువ గాండ్ల వీధికి చెందిన ఒరూరుపేట గోపాల్ (26)ను అరెస్ట్ చేసి రిమాండ్‌క పంపించారు.

పుత్తూరులో చైన్ స్నాచర్ అరెస్ట్:

పుంగనూరు మండలం జువ్వల దిన్నె గ్రామానికి చెందిన కె.బాలకృష్ణ (40) గత నెల 18వ తేదీన రాత్రి ఏడు గంటలపుడు పుత్తూరు పట్టణంలోని షాపు వీధి ఎక్స్‌టెన్షన్‌లో బాడుగకు ఇల్లు కావాలని ఒక ఇంటికి వెళ్లి ఆ ఇంటి యజమాని ఎం.భారతి (65) ఏమరుపాటుగా వున్నపుడు ఆమె మెడలోని 32 గ్రాముల బంగారం గొలుసు తెంపుకుని పారిపోయాడు. దీనిపై పోలీసులు విచారణ చేసి సోమవారం మండలంలోని వేపగుంట క్రాస్ వద్ద బాలకృష్ణను అరెస్ట్ చేసి బంగారం రికవరీ చేసి రిమాండ్‌కు పంపించారు.

సమస్యాత్మకంగా లేని అనాధీనం ఇళ్లు రెగ్యులరైజ్: తహశీల్దార్

తిరుపతిరూరల్, మార్చి 3 ప్రభాతవార్త: 2019సంవత్సరానికి మునుపు అనాధీనం భూమిలో సమస్యాత్మకంగా లేకుండా నిర్మించుకున్న ఇండ్లను రెగ్యులరైజ్ చేసుకోవచ్చునని తిరుపతిరూరల్ తహశీల్దార్ బి.రామాంజులనాయక్ తెలిపారు. సోమవారం ఆయన మీడియాతో మాట్లాడుతూ అనాధీనం (ఏ డబ్ల్యుడి)లో నిర్మించుకున్న ఇళ్లకు సంబందించిన వివరాలను ఆయా గ్రామ సచివాలయంలోని డిజిటల్ అసిస్టెంట్‌కు తెలియజేసి, అందుకుకావాల్సిన పత్రాలను సమర్పించి రెగ్యులరైజ్ చేసుకోవచ్చునని తెలిపారు. రెవెన్యూ అధికారులు, డిజిటల్ అసిస్టెంట్ రెగ్యులరైజ్ చేసుకున్న ధరఖాస్తుదారుని పత్రాలను, సంబంధిత భూమి వివరాలను పరిశీలించి, రెగ్యులరైజ్‌కు సిఫారస్సు చేస్తారని తెలిపారు. ఇతర వివరాలకు ఆయా గ్రామ సచివాలయంలోని డిజిటల్ అసిస్టెంట్‌ను సంప్రదించాలన్నారు.

మోటోరోలా కంపెనీలో ఉద్యోగ అవకాశాలు

-ఈనెల 6న ఎంప్లాయిమెంట్ ఆఫీసులో ఉద్యోగ మేళా

తిరుపతిరూరల్, మార్చి3 ప్రభాతవార్త: మోటోరోలా సెల్ కంపెనీలో యువతీ యువకులకు మొబైల్ ఆఫరేటర్స్‌గా ఉద్యోగ అవకాశాలు కల్పించుటకు ఈనెల 6న ఎంప్లాయిమెంట్ కార్యాలయంలో ఉద్యోగ మేళా నిర్వహిస్తున్నట్లు జిల్లా ఉపాధి అధికారి ఎస్.వెంకటరమణ ఒక ప్రకటనలో తెలిపారు. మొబైల్ ఆఫరేటర్స్‌కు అర్హతలు ఎస్ఎస్‌సి పాస్ లేక పెయిల్, ఇంటర్, డిగ్రీ, బి.టెక్‌లు చదివి, 18-30 సంవత్సరాల వయస్కులు అర్హులని తెలిపారు. మోటోరోలా సెల్ కంపెనీకి ఎంపికైన యువతకు అర్హతలు, హోదాను బట్టి జీతం ఇవ్వబడునని తెలిపారు. ఆసక్తి కలిగిన అభ్యర్థులు ఈనెల 6న తిరుచానూరు రోడ్డులోని పద్మావతిపురంలో ఉన్న ఎంప్లాయిమెంట్ కార్యాలయంలో ఉదయం10గంటలకు జరిగే జాబ్ మేళాలో పాల్గొనవచ్చునని తెలిపారు. ఇతర వివరాలకు 9392275861 నెంబర్‌ను సంప్రదించాలన్నారు.

హోరాహోరీగా టిటిడి ఉద్యోగుల క్రీడలు

తిరుపతి(రవాణ),మార్చి3ప్రభాతవార్త: ధార్మిక సంస్థ టిటిడిలో పనిచేస్తున్న ఉద్యోగులకు నిర్వహించిన వార్షిక క్రీడాపోటీలు హోరాహోరీగా సాగుతున్నాయి. సోమవారం ఉద్యోగులు ఇండోర్ గేమ్స్‌లో తమ ప్రతిభను చూపెట్టారు. అధికారులు,ఉద్యోగులు తమ హోదాను మరిచి అందరూ ఐక్యంగా, ఉత్సాహంగా ఆటల్లో పాల్గొంటున్నారు. సోమవారం క్రికెట్,టేబుల్ టెన్నీస్,క్యారమ్స్,చెస్ వంటి పోటీల్లో పాల్గొన్నారు. టిటిడి బాల్‌బ్యాట్‌మింటన్ విజేతగా చీర్ల కిరణ్ జట్లు నిలిచింది.

పంచాయతీలకు తూము మార్గం ఏర్పాటు చేయండి!

-జిల్లా కలెక్టర్, డెప్యూటీ కలెక్టర్లకు మూడు పంచాయితీల సర్పంచుల విజ్ఞప్తి

తిరుపతి కలెక్టరేట్, మార్చి 3 ప్రభాతవార్త: తిరుపతి జిల్లా కలెక్టర్ డాక్టర్ ఎస్.వెంకటేశ్వర్‌గారూ... అవిలాల, లింగేశ్వర్, సాయినగర్ పంచాయతీలలోని గ్రామ ప్రజల కోసం అవిలాల గ్రామ సమీపమున గల ఎన్‌హెచ్ 71 నందు తూము మార్గం ఏర్పాటు చేయాలని మూడు పంచాయతీల సర్పంచులు విజ్ఞప్తి చేశారు. ఈ మేరకు సోమవారం జిల్లా కలెక్టరేట్‌లోని ప్రజాసమస్యల పరిష్కార వేదిక (పీజీఆర్ఎస్)కు వెళ్ళి జిల్లా కలెక్టర్,సంబంధిత డెప్యూటీ కలెక్టర్లు, డీఆర్వోలకు అవిలాల సర్పంచు చెందేలి వెంకటరమణ, లింగేశ్వర్ నగర్ సర్పంచ్ ఎం.కోటేశ్వరరావు, సాయినగర్ సర్పంచ్ డీవీ రమణ సమస్యలతో కూడిన వినతి పత్రాన్ని అందజేశారు. ఈ సందర్భంగా చెందేలి వెంకటరమణ, ఎం.డీవీ రమణ, కోటేశ్వరరావు మాట్లాడుతూ తిరుపతి జిల్లా తిరుపతి గ్రామీణ మండలం,అవిలాల గ్రామ పంచాయితీ సమీపంలో 71 నేషనల్ హైవే నందు గ్రామ ప్రజలు దహన క్రియలు ననిర్వహించుటకు చాలా ఇబ్బందులు పడుచున్నారన్నారు. మూడు పంచాయతీలలో దాదాపు 50 వేల మంది జనాభా ఉన్నారని,ఆ మూడు పంచాయతీల్లో ఎవరైనా మరణిస్తే అవిలాల మీదుగా 71 నేషనల్ హైవే పై దాదాపు ఏడు కి.మీ ప్రయాణం చేసి దహన క్రియలు నిర్వహించవలసి వస్తుందని బాధపడ్డారు. ఎక్కువ దూరం వెళ్ళి రావాల్సిన దయనీయ పరిస్థితి ఏర్పడుతుందని వారు ఆవేదన వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో మూడు పంచాయితీల ప్రజలు పాల్గొన్నారు.

ప్రశాంతంగా ఇంటర్ సెకండియర్ పరీక్షలు

చంద్రగిరి, మార్చి 3 ప్రభాతవార్త: ప్రశాంత వాతావరణంలో ఇంటర్మీడియెట్ సెకండియర్ పరీక్షలు ప్రారంభమయ్యాయి. స్థానిక ప్రభుత్వ బాలుర జూనియర్ కళాశాల, పాఠశాల ఏ బ్లాక్ 409 మందిని కేటాయించగా, 400 మంది హాజరు కాగా 9 మంది విద్యార్థులు పరీక్షకు గైర్హాజరయ్యారు. అదేవిధంగా బి బ్లాక్‌లో 368 మంది విద్యార్థులకు 367 మంది హాజరు కాగా ఒక్కరు గైర్హాజరయ్యారు. ప్రభుత్వ జూనియర్ బాలికల కళాశాల, శ్రీపద్మావతీ బాలికల జడ్పీ హైస్కూల్ 372 మందికి గానూ 367 మంది హాజరు కాగా 5 మంది గైర్హాజరయ్యారు. అదేవిధంగా బి బ్లాక్‌లో 371 మంది విద్యార్థులకు 369 మంది హాజరు కాగా ఇద్దరు గైర్హాజరయ్యారు.

వసతి గృహాలలో మత్తు పదార్థాలపై తనిఖీ

చంద్రగిరి, మార్చి 3 ప్రభాతవార్త: ఆరేపల్లి పల్లి రంగంపేట సమీపర్ లోని వసతి గృహాలలో ఎస్టీఎఫ్ బలగాలు మత్తు పధార్థాలపై తనిఖీలు నిర్వహించారు. విద్యార్థుల ఉజ్వల భవిష్యత్, భద్రత దృష్ట్యా ఎస్పీ వి.హర్షవర్ధన్ రాజు ఆదేశాల మేరకు.. శ్రీవిద్యానికేతన్ పరిసరాల లోని పి.జి.విద్యార్థుల హాస్టల్స్‌లో, పరిసరాలలో ఎస్టీఎఫ్ బలగాలు విస్తృత తనిఖీలు చేపట్టారు. ఈ సందర్భంగా సిఐ సుబ్బరాయుడు సైబర్ క్రైమ్ నార్కో ట్రిక్స్, గంజాయిపై అవగాహనా కార్యక్రమం నిర్వహించారు. ప్రతి హాస్టల్లోనూ సిసి కెమెరాలు ఏర్పాటు చేయాలనీ, 30 రోజుల పాటి ఫుటేజీని భద్రపరిచే విధంగా చూసుకోవాలన్నారు. ఎవరైనా గంజాయి వినియోగిస్తున్నట్లు లేదా విక్రయిస్తున్నట్లు తెలిస్తే వెంటనే 110/112/8099999977 నంబర్లకు కాల్ చేసి సమాచారం ఇవ్వాలని అన్నారు. ఈ కార్యక్రమంలో హాస్టల్స్ మేనేజ్‌మెంట్, విద్యార్థులు, ఆటో డ్రైవర్లు, ఎస్టీఎఫ్ సిబ్బంది పాల్గొన్నారు.

అత్యధిక మార్కులతో ఉత్తీర్ణులు కావాలి..!

రామచంద్రాపురం, మార్చి 3 ప్రభాతవార్త: పదవ తరగతి పరీక్షల్లో ఉత్తమ ప్రతిభను కనబరిచి అత్యధిక మార్కులు సాధించాలని టిడిపి మండల అధ్యక్షుడు తిరుమల రెడ్డి అన్నారు. సోమవారం ఎంఎల్ఏ పులివర్తి నాని సొంత నిధులతో కొనుగోలు చేసిన పరీక్ష సామగ్రిని మండలంలో 9 ప్రభుత్వ ఉన్నత పాఠశాలల్లో విద్యనభ్యశించే పదవ తరగతి విద్యార్థులకు ఆయన పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన ప్రభుత్వ పాఠశాలల అభివృద్ధికి ఎంఎల్ఏ చేస్తున్న కృషిని కొనియాడారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎంపిపి బింధు మాదవి, మాజీ వైస్ ఎంపిపి మధుసూదన్ రెడ్డి, టిడిపి నాయకులు చేకూరి జనార్ధన్ చౌదరి, కోరా హరిప్రసాద్, లెక్కల సురేంద్ర నాయుడు, బండి విజయ్‌కుమార్, ఆకా దేవరాజులు, పంతల వెంకటేష్ నాయుడు, తదితరులు పాల్గొన్నారు.

బలిజపల్లిలో పూరిల్లు దగ్ధం

రామచంద్రాపురం, మార్చి 3 ప్రభాతవార్త: బలిజపల్లి హరిజన వాడకు చెందిన సి.భాస్కర్ పూరిల్లు సోమవారం ప్రమాదవశాత్తు మంటల్లో చిక్కుకుని దగ్ధమయ్యింది. స్థానికుల వివరాల మేరకు.. బలిజపల్లి హరిజన వాడకు భాస్కర్ కుటుంబం తిరుపతిలో మేస్త్రి పనులకు వెళ్ళి జీవనం సాగిస్తున్నారు. ఉదయం భార్యభర్తలు యధావిధిగా తమ పనులకు వెళ్ళారు. పిల్లలు పాఠశాలకు వెళ్ళగా, ప్రమాదవశాత్తు గ్యాస్ సిలెండర్ పేలడంతో పూరిల్లు పూర్తిగా దగ్ధమయ్యింది. దీంతో ఇంట్లోదాచుకున్న రూ.1.30 లక్షలు నగదు, 5 తులాలు బంగారం, ఇతర వస్తువులు మంటల్లో బూడిదైనట్లు బాధితులు కన్నీటిపర్యంతమయ్యారు. మంటలను అదుపు చేయడానికి స్థానికులు విఫల యత్నం చేశారు. ఫైర్ ఇంజన్ వచ్చే సరికి పూరిల్లు పూర్తిగా కాలిపోయింది. విఆర్ఓ గుణభూషన్ నాయుడు సంఘటనా స్థలికి చేరుకుని పరిశీలించి, ఉన్నతాధికారులకు నివేధిక పంపనున్నట్లు తెలిపారు.

అక్రమంగా గ్రావెల్ తరలిస్తే క్రిమినల్ కేసులు!

రామచంద్రాపురం, మార్చి 3 ప్రభాతవార్త: అక్రమంగా గ్రావెల్ తరలిస్తే క్రిమినల్ కేసులు పెడతానని తహశీల్దార్ వెంకటరమణ హెచ్చరించారు. సోమవారం రెవెన్యూ కార్యాలయంలో ఆయన అధికారులతో సమీక్ష సమావేశం నిర్వహిం చారు. ఆయన మాట్లాడుతూ రెవెన్యూ, పోలీసులతో ప్రత్యేక బృందాలను ఏర్పాటు చేయనున్నట్లు తెలిపారు. అక్రమంగా మట్టిని తరలించే వాహనాలను గుర్తించి సీజ్ చేయడం జరుగుతుందన్నారు. రెవెన్యూ, మైన్స్ అనుమతులతోనే గ్రావెల్ తరలించాలని సూచించారు. ఈ సమావేశంలో ఆర్ఐ లక్ష్మీనారాయణ, విఆర్ఓలు, పోలీసులు పాల్గొన్నారు.

ఎంబీఏ విద్యార్థులకు స్కిల్ డెవలప్మెంట్‌పై శిక్షణ

తిరుపతి విద్య, మార్చి 3 ప్రభాతవార్త: కార్పొరేట్ సోషల్ రెస్పాన్సిబిలిటీలో భాగంగా బజాజ్ ఫిన్ సర్వీస్ సంస్థ స్థానిక కరకంబాడిరోడ్డులోని ఎస్వీసీఈ కళాశాల ఎంబీఏ విద్యార్థులకు స్కిల్ డెవలప్మెంట్ ప్రోగ్రాం నిర్వహించింది. సోమవారం కళాశాలలో జరిగిన ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా ముంబై వాలచంద్ పీపుల్స్ ప్రాజెక్ట్ హెడ్ రష్మీ మన్సాని ఆన్లైన్ ద్వారా విద్యార్థులకు కమ్యూనికేషన్ స్కిల్స్, పారిశ్రామిక రంగంలో ఉద్యోగాల సాధనకు అవసరమైన నైపుణ్యం, ఉద్యోగాన్వేషణలో బిజినెస్ మేనేజ్మెంట్ విద్యార్థుల సందేహాలపై సలహాలు, సూచనలు అందజేశారు.ఈ కార్యక్రమంలో ఎస్వీసీఈ ప్రిన్సిపల్ డాక్టర్ సుధాకర్‌రెడ్డి, హెడ్ ప్రొఫెసర్ నీరజ, బజాజ్ ఫైన్ సర్వీస్ ప్రోగ్రాం ఇంచార్జి రామకృష్ణ, అధ్యాపకులు, విద్యార్థులు పాల్గొన్నారు.

ఎస్వీయూ గ్రంథాలయంలో పుస్తకోత్సవం ప్రారంభం

తిరుపతి విద్య మార్చి 3 ప్రభాతవార్త: ఎస్వీయూ కేంద్రీయ గ్రంథాలయం ఆధ్వర్యంలో పుస్తకోత్సవం పేరుతో పుస్తక ప్రదర్శన నిర్వహించారు. సోమవారం వర్సిటీ వీసీ అప్పారావు పుస్తక ప్రదర్శనను ప్రారంభించి మాట్లాడుతూ పుస్తకం ఒక నేస్తం అనీ,ప్రస్తుతం పుస్తక పఠనం గణనీయంగా పడిపోవడం బాధాకరమైన అంశమన్నారు.పుస్తక పఠనం జ్ఞానంతో పాటు,అనేక మానసిక రుగ్మతలను దూరం చేస్తుందన్నారు. వర్సిటీలో ప్రతి విద్యార్థి పుస్తక ప్రదర్శనను సందర్శించాలని సూచించారు. కేంద్రీయ గ్రంథాలయాధిపతి ఆచార్య సురేష్ బాబు మాట్లాడుతూ అనేక అధ్యయన పుస్తకాలు, దేశ విదేశాలలో లభించే గ్రంథాలను ప్రదర్శనశాలలో అందుబాటులో ఉన్నాయన్నారు. ఈ కార్యక్రమంలో డీన్ ఆచార్య ఎన్సి రాయుడు, అధ్యాపకులు డాక్టర్ రంగనాథ్,కిషోర్ కుమార్, విద్యార్థిలు పాల్గొన్నారు.

అలరించిన విరించి ఫ్లాష్ మాబ్

తిరుపతి విద్య మార్చి 3 ప్రభాతవార్త: పద్మావతి మహిళా వర్సిటీ స్కూల్ ఆఫ్ ఇంజనీరింగ్ అండ్ టెక్నాలజీ విద్యార్థుల ఫ్లాష్ మాబ్ కార్యక్రమం అలరించింది.సోమవారం వర్సిటీ ఏడీ బిల్డింగ్ ఎదురుగా విరించి2025 కార్యక్రమంలో భాగంగా నిర్వహించిన ఫ్లాష్ మాబ్ లో ఇంజనీరింగ్ విద్యార్థినులు కళాత్మకంగా చూపురులను కట్టిపడేసే రీతిలో చేసిన నృత్య ప్రదర్శనతో వర్సిటీ ప్రాంగణం దద్దరిల్లింది. ఈ కార్యక్రమానికి హాజరైన వీసీ ఉమ మాట్లాడుతూ విద్యార్థినులలోని సృజనాత్మకతను వెలికితీసేందుకు ఇలాంటి కార్యక్రమాలు ఎంతగానో ఉపయోగపడతాయని అ

స్విమ్స్‌చే ఉచిత క్యాన్సర్ స్క్రీనింగ్ ప్రారంభం

చిల్లకూరు, మార్చి 3 ప్రభాతవార్త : తిరుపతి శ్రీ వెంకటేశ్వర వైద్య విజ్ఞాన సంస్థ(స్విమ్స్) ఆధ్వర్యంలో సోమవారం గూడూరు డివిజన్‌లోని చింతవరం పిహెచ్‌సి పరిధిలో ఉచిత క్యాన్సర్ స్క్రీనింగ్ పరీక్షలు ప్రారంభించినట్టు వైద్యాధికారి డాక్టర్ బి.పాల్ జాన్సన్ తెలిపారు. ఇందులో భాగంగా తూర్పు కనుపూరు, బల్లవోలు గ్రామాల్లో ఈ పరీక్షలు నిర్వహించారు. రాష్ట్ర ప్రభుత్వ ఆదేశాల మేరకు జిల్లా వైద్య ఆరోగ్య శాఖ సహకారంతో తిరుపతి జిల్లాలో రెండు పింక్ బస్సుల ద్వారా మొబైల్ క్యాన్సర్ స్క్రీనింగ్ వేగవంతంగా జరుగుతోంది. బిపి, షుగరు పరీక్షలతోపాటు పింక్ బస్సులో మహిళలు, పురుషులకు నోటి క్యాన్సర్ పరీక్షలు, మహిళలకు రొమ్ము క్యాన్సర్ నిర్ధారణకు మామోగ్రామ్, గర్భాశయ ముఖద్వార క్యాన్సర్ నిర్ధారణ కోసం పాప్ స్మియర్ పరీక్షలను ఉచితంగా నిర్వహించారు. మహిళలు, పురుషులు విశేషంగా విచ్చేసి క్యాన్సర్ స్క్రీనింగ్ పరీక్షలు చేయించుకున్నారు. కాగా, చింతవరం పిహెచ్ సి పరిధిలో మార్చి 4న చేడిమాల, తొనుకుమాల, మార్చి 6న తిక్కవరం, ఏరూరులో ఉచిత క్యాన్సర్ స్క్రీనింగ్ పరీక్షలు నిర్వహిస్తారు. ఈ కార్యక్రమాల్లో పిహెచ్ సి వైద్యాధికారి డాక్టర్ సుమ, స్విమ్స్ మెడికల్ ఆఫీసర్లు డాక్టర్ పద్మావతి, డాక్టర్ చైతన్య భాను, సర్పంచ్ మల్లెయ్య, పంచాయతీ కార్యదర్శులు సాయిరామమ్మ, సిరాజ్, స్థానిక నాయకులు వినయ్ రెడ్డి, రామిరెడ్డి, పిహెచ్ ఎన్ కోటేశ్వరమ్మ, సూపర్వైజర్ సురేష్, ఎంఎల్ హెచ్ పిలు ప్రవల్లిక, మమత, ఏఎన్ఎంలు జయలక్ష్మి, శోభ, స్థానిక వైద్య సిబ్బంది, ఆశా వర్కర్లు, సచివాలయ సిబ్బంది పాల్గొన్నారు.

రోటరీ వెస్ట్ క్లబ్ సేవలు అభినందనీయం

గూడూరు, మార్చి 3 ప్రభాతవార్త : గూడూరు పట్టణంలోని డి.ఎన్.ఆర్ కమ్యూనిటీ హాల్లో సోమవారం రోటరీ డిస్ట్రిక్ గవర్నర్ సాధు గోపాల కృష్ణ అధికారిక పర్యటనలో భాగంగా ఆయనకు క్లబ్ సభ్యులు ఘన స్వాగతం పలికారు. రోటరీ వెస్ట్ క్లబ్ ఆధ్వర్యంలో పలు సేవా కార్యక్రమాలు జరిగాయి. అందులో భాగంగా క్రీడల్లో జాతీయ స్థాయిలో ప్రతిభ కనబరిచిన రెట్టపల్లి జడ్పీ హైస్కూల్ విద్యార్థులను, పీడీ ని సన్మానించి, ప్రోత్సాహ నగదును అందజేశారు.సరస్వతీ శిశు మందిరం పాఠశాలకు ఫర్నిచర్ అందజేసి, హాకీ క్రీడాకారులకు ప్రతినెలా అందించే పౌష్టికాహారం అందజేశారు.ఫ్రీజర్ బాక్స్ ను అందించడంతో పాటు, మొక్కలు నాటారు. ఈ సందర్భంగా డిస్ట్రిక్ గవర్నర్ మాట్లాడుతూ...పేద ప్రజలకు,విద్యార్థులకు రోటరీ వేస్ట్ క్లబ్ అందిస్తున్న సేవలు అభినందనీయమని, గూడూరు పట్టణ పరిసర ప్రాంతాల్లో రోటరీ వేస్ట్ ఆధ్వర్యంలో అనేక సేవా కార్యక్రమాలు నిర్వహించడం జరిగిందని, సేవా కార్యక్రమంలో అలాగే కొనసాగిస్తూ ముందుకు వెళ్లాలని తెలియజేశారు. అనంతరం క్లబ్‌సభ్యులు ఆయన్ను ఘనంగా సన్మానించారు.ఈ కార్యక్రమంలో క్లబ్ అధ్యక్ష కార్యదర్శులు నాసిన నాగులు, చోళవరం గిరిబాబు, పి.డి.జి మునిగిరీష్, ఏ.జి వాసుగౌడ్, సీనియర్ రొటేరియన్స్ ఎల్లసిరి గోపాల్‌రెడ్డి, శ్రీకంటి రామ్మోహన రావు, బి.శ్రీకాంత్‌రెడ్డి, బండి ధనుంజయరెడ్డి, ఎం.వాసు, బొమ్మిడి శ్రీనివాసులు, శేగు శ్రీనివాసులు, సనత్ కుమార్‌రెడ్డి, సిద్ధారెడ్డి,హరినాథ్‌రెడ్డి, స్వర్ణ రాజశేఖర్‌రెడ్డి, దశరథరామిరెడ్డి, మల్లు విజయ్‌కుమార్‌రెడ్డి లు పాల్గొన్నారు.

వీధి వ్యాపారస్తులకు ఏఐటీయూసీ అండగా ఉంటుంది

వెంకటగిరి, మార్చి 3 ప్రభాతవార్త : వీధి వ్యాపారస్తులకు ఏఐటియుసి అండగా ఉంటుందని ఆ సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షులు కే జాన్ తెలిపారు. వీధి వ్యాపారస్తుల నియోజకవర్గ మహాసభ ఏఐటీయూసీ ఆధ్వర్యంలో 100 మంది కార్మికులతో సమావేశం నిర్వహించారు. నూతన కమిటీ ఏకగ్రీవ ఎన్నిక జరిగింది. అధ్యక్షులు ఎస్ వినరసింహులు, ఉపాధ్యక్షులు కె. శంకరయ్య , కార్యదర్శి మునేంద్ర, సహాయ కార్యదర్శి మోహన్, కోశాధికారి, రామయ్య, ఏకగ్రీవంగా ఎన్నుకోవడం జరిగింది. ఈ కార్యక్రమంలో సిపిఐ నియోజకవర్గ కార్యదర్శి, పి బాలకృష్ణ, తదితర కార్మిక నాయకులు పాల్గొన్నారు. ఫోటో

పింఛన్ల కొరకు కళాకారులు దరఖాస్తులు చేసుకోవాలి

వెంకటగిరి, మార్చ్ 3 ప్రభాతవార్త: చేతివృత్తుల కళాకారులు స్పందించే పింఛన్ల కోసం దరఖాస్తు చేసుకోవాలని 14వ వార్డు కౌన్సిలర్ ఆరిశంకరయ్య తెలిపారు. మున్సిపాలిటి సుధర్శన్ నగర్ సచివాలయంలో సోమవారం ప్రజా విజ్ఞప్తుల జనం నిర్వహించారు. ఇందులో బాగంగా 14 వ వార్డు కౌన్సిలర్ ఆరి శంకరయ్య ప్రజాల దగ్గరనుండి అర్జీలు స్వీకరించడం జరిగినది.

బాల్య వివాహాలు చేస్తే చట్టవేత్త చర్యలు: సిఐ

వెంకటగిరి, మార్చ్ 3 ప్రభాతవార్త: బాల్య వివాహాలు నిర్వహిస్తే చట్టం తీసుకుంటామని సీఐ ఏవి రమణ తెలిపారు. మహిళా దినోత్సవ వేడుకల్లో భాగంగా బాల్య వివాహాలు అరికట్టాలంటే పట్టణ పురవీధుల్లో అంగన్వాడీ సిబ్బంది, విద్యార్థులు కొవ్వొత్తుల ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఆడపిల్లలని బతకనిద్దాం అని తెలియజేశారు. ఆడపిల్లల పట్ల వివక్షత కోపరాదని తెలిపారు. మగ పిల్లల్ని బాగా చూసి ఆడవారిని సక్రమంగా చూసే రోజులు పోయాయని తెలిపారు. ఇంకా కొన్ని చోట్ల ఉన్నాయని ఇవి కూడా పోవాలని చెప్పారు. మహిళలు ఉన్నత ఉద్యోగాలు చేస్తున్నారని వారిని ఆదర్శంగా తీసుకోవాలని చెప్పారు. మహిళలు అన్ని రంగాల్లో బాగున్నట్టు చెప్పారు. ఈ కార్యక్రమంలో ఎస్సై లక్ష్మి భవాని, సిడిపి వర్షన్ శంషాద్‌బేగంలు పాల్గొన్నారు.

ఉపాధి హామీ పథకం పనులపై నేడు ప్రజా వేదిక : ఎంపీడీవో

బాలాయపల్లి, మార్చ్ 3 ప్రభాతవార్త : మండలంలో 1 .4 .2023 నుండి 31.1.2024 జరిగిన ఉపాధి హామీ పథకం పనుల వివరాలను మండల పరిషత్ కార్యాలయం ఆవరణలో తనిఖీ బృందం వెల్లడిస్తారని ఎంపీడీవో డీజే వినీల్ కుమార్ తెలిపారు. మండల పరిషత్ కార్యాలయంలో ప్రజావేదిక కార్యక్రమం నిర్వహిస్తున్నట్లు తెలిపారు. మహాత్మా గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం ద్వారామండలంలో గ్రామాల వారిగా జరిగిన పనులను ప్రజా వేదికలో వివరిస్తారని తెలిపారు.

క్రీడాకారులకు అభినందనలు

కోట, మార్చి 3 ప్రభాతవార్త: కోట మండలం విద్యానగర్‌లోని ఎన్‌బికెఆర్ ఐఎస్‌టి క్రీడాకారులను డైరెక్టర్ డాక్టర్ వి.విజయకుమార్‌రెడ్డి అభినందించారు. ఎన్‌బికెఆర్ ఐఎస్‌టి క్రీడాకారులు ఫిబ్రవరి 28 నుంచి మార్చి 1వ తేదీ వరకు నెల్లూరులోని నారాయణ ఇంజినీరింగ్ కళాశాలలో జరిగిన జాతీయ స్థాయి క్రీడా పోటీల్లో పాల్గొని విజయం సాధించారు. కబడ్డీ, టేబుల్ టెన్నిస్‌లలో పురుషుల విభాగంలో ఎ.చందు, మహిళా విభాగంలో చందన విజేతలుగా నిలిచారు. డైరెక్టర్ విజయకుమార్‌రెడ్డి మాట్లాడుతూ తమ విద్యార్థులు క్రీడా రంగంలోనే కాకుండా అనేక రంగాల్లో విజేతలుగా నిలుస్తున్నారని తెలిపారు. ఇప్పటికే రాష్ట్రస్థాయిలో అనేక పోటీల్లో విజేతలుగా నిలిచారని చెప్పారు. ఈ కార్యక్రమంలో ఫిజికల్ డైరెక్టర్ మల్లికార్జునరెడ్డి పాల్గొన్నారు.

ఇమామ్‌లు, మౌజన్‌లకు గౌరవ వేతనం

కోట, మార్చి 3 ప్రభాతవార్త: మాటకు ముందు మాటకు వెనుక నా మైనార్టీలు అంటూ పదే పదే చెబుతూ గత వైసీపీ ప్రభుత్వం మైనార్టీల సంక్షేమాన్ని పూర్తిగా విస్మరించిందని కోట పట్టణ తెలుగుదేశం పార్టీ అధ్యక్షుడు షేక్ షంషుద్దిన్ అన్నారు. సోమవారం ఆయన కోటలో విలేఖరులతో మాట్లాడుతూ గతంలో తెలుగుదేశం ప్రభుత్వ హయాంలో రంజాన్ తోఫా ఇస్తే దాన్ని వైసీపీ వారు ఎగ్గొట్టారని తెలిపారు. మసీదుల్లో పనిచేసే ఇమామ్‌లు, మౌజన్లకు సకాలంలో గౌరవ వేతనం ఇవ్వలేదని విమర్శిం చారు. కూటమి ప్రభుత్వం అధికారంలోకి రాగానే అన్నింటినీ చక్కదిద్దుతుందని చెప్పారు. రంజాన్ నెల ప్రారంభం కాగానే రాష్ట్రంలోని ఆయా మసీదుల్లో పనిచేస్తున్న ఇమామ్‌లు, మౌజన్లకు గౌరవ వేతనం అందిస్తున్నట్లు తెలిపారు. పండక్కి ముందే బ్యాంకు ఖాతాల్లో జమ చేస్తారని తెలిపారు. గత సంవత్సరం జులై నుంచి డిసెంబర్ వరకు ఆరు నెలల వేతనాన్ని ఆయా మసీదుల బ్యాంకు ఖాతాల్లో జమ చేస్తున్నట్లు పేర్కొన్నారు. ఇమామ్‌లకు నెలకు రూ.10 వేలు, మౌజన్లకు నెలకు రూ.5 వేలు చొప్పున జమ చేస్తారని చెప్పారు. కూటమి ప్రభుత్వం ఎన్నికల సమయంలో మేనిఫెస్టోలో చెప్పింది చేస్తుందని చెప్పారు.

సబ్సీడి రుణాలకు ఇంటర్వ్యూలు

నాయుడుపేట, మార్చి 3 ప్రభాతవార్త : నాయుడుపేట మండల పరిషత్ కార్యాలయంలో మార్చి 5వతేదిన ఉదయం పదిగంటల నుండి వెనుకపడిన తరగతుల వారికి బీసికార్పోరేషన్ ద్వార సబ్సీడిరుణాల మంజూరుకు ధరకాస్తు చేసుకొన్న అభ్యర్థులకు ఇంటర్వ్యూలు నిర్వహిస్తున్నట్లు ఎంపిడిఓ సురేష్‌బాబు సోమవారం ఒప్రకటనలో తెలిపారు.బీసి ార్పోరేషన్ ద్వార సబ్సీడిరుణాలకు ధరకాస్తు చేసుకొన్న అభ్యర్థులు ఇంటర్వ్యూలకు తమవద్ద ఉన్న ఒరిజినల్ సర్టిసికేట్స్‌తో హాజరుకావాలని ఆయన సూచించారు.నాయుడుపేట మండలానికి అన్ని గ్రామపంచాయితీలకు కలిపి 26సబ్సీడిరుణాలు మంజూరైనట్లు ఎంపిడిఓ సురేష్‌బాబు తెలియజేశారు.

గూడూరు డివిజన్

బాల్యవివాహాలు నిర్మూలించాలి ...సిడిపిఓ

నాయుడుపేట మార్చి 3 ప్రభాతవార్త: గ్రామాల్లో బాల్యవివాహాలు పూర్తిస్థాయిలో నిర్మూలించే విధంగా గ్రామీణ ప్రజల్లో చైతన్యం తీసుకురావాలని నాయుడుపేట సిడిపిఓ ఉమామహేశ్వరి అన్నారు.ఆమె ఆధ్వర్యంలో సోమవార ం నాయుడుపేట జడ్పిహైస్కూల్‌లో చదువుతున్న విద్యార్థులకు బాల్యవివాహాలపై అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈసందర్భంగా సిడిపిఓ ఉమామహేశ్వరి మాట్లడుతూ 18సంవత్సరాల లోపువయస్సు ఉన్న చిన్నపిల్లలకు బాల్య వివాహాలు చేయడం చట్టరిత్య నేరమని సూచించారు.చిన్నవస్సులో బాల్య వివాహాలు చేయడం వల్లన విధ్యార్థులు అనుకున్న లక్ష్యలను సాదించలేక వారి హక్కులను కోల్పోవడం జరుగుతు ందన్నారు.తఈకార్యక్రమంలో సూపర్‌వైజర్లు ఎస్‌కె ఆషాబేగం,అంగన్‌వాడి కార్యకర్తలు మల్లీశ్వరి, శాంతి తదితరులు ఉన్నారు.

పాఠశాలను ఉంచాలని ఎంపీడీవోకు వినతి

వాకాడు, మార్చి 3 ప్రభాతవార్త: వాకాడు మండలం కొండూరు గ్రామంలో పాఠశాలను ఉంచాలని సోమవారం ఎంపీడీవో శ్రీనివాసరావుకు కొండూరు మహిళలు వినతి పత్రం అందజేశారు. కొండూరు గ్రామంలో పాఠశాల లో చదువుతున్న 3,4 తరగతి చదువుతున్న పిల్లలు తల్లిదండ్రులు, గ్రామస్తులు ఎంపీడీవో శ్రీనివాసరావు తో మాట్లాడుతూ కొండూరు గ్రామంలో ఉన్న పాఠశాలను ఐదు కిలోమీటర్లు పరిధిలో ఉన్న తూపిలి గ్రామంకు తరలిస్తున్నారని, పాఠశాలను ఆపాలని తెలియజేశారు. ఎంపీడీవో శ్రీనివాసరావు స్పందించి మాట్లాడుతూ ప్రభుత్వ పాఠశాలలో పిల్లలు ఉంటే పాఠశాల ఉంటుందని, అయినప్పటికీ సంబంధించిన ఉన్నత అధికారిలు దృష్టికి తీసుకెళ్తానని మహిళలకు ఎంపీడీవో భరోసా ఇచ్చారు. అనంతరం కొండూరు మహిళలు తాసిల్దార్ రామయ్య, మండల విద్యాశాఖ అధికారి ఎస్ఓ అలీ లకు కూడా గ్రీవెన్స్‌లో కొండూరు గ్రామంలోని పాఠశాలను ఉంచాలని వినతి పత్రం అందజేశారు.

పాఠశాలల్లో విద్యుత్ కష్టాలకు మోక్షం

కోట, మార్చి 3 ప్రభాతవార్త: పాఠశాలల్లో విద్యుత్ బిల్లుల ఇబ్బందులకు మోక్షం కలగనుంది. బడులకు ఉచితంగా విద్యుత్ సరఫరా చేయాలని కూటమి సర్కార్ నిర్ణయం తీసుకోవడంతో విద్యాశాఖ అధికారులు ఊపిరి పీల్చుకుంటున్నారు. గత ప్రభుత్వం నిర్వహణ నిధులు మంజూరు చేయకపోవడంతో ఐదేళ్ల పాటు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొన్నారు.చాలాచోట్ల సరఫరా నిలిపివేయడంతో సొంతంగా బిల్లులు చెల్లించాల్సిన పరిస్థితి ఏర్పడింది. కూటమి ప్రభుత్వం ప్రభుత్వ పాఠశాలలకు ఉచితంగా విద్యుత్ సరఫరా చేయనున్నట్లు ప్రకటించడంతో కోట మండలంలోని పాఠశాలల్లో ప్రధానోపాధ్యాయులు హర్షం వ్యక్తం చేస్తున్నారు. పాఠశాలల్లో డిజిటల్ విద్యకు విద్యుత్ సరఫరా అవసరం ఉంటుంది. ఎండ తీవ్రంగా ఉండటంతో ఫ్యాన్లు తిరిగితేనే తరగతి గదిలో విద్యార్థులు, ఉపాధ్యాయులు ఉండగలరు. గత ప్రభుత్వం చివరలో కొంత నిధులు మంజూరు చేసినా బిల్లులు చెల్లింపులకు సరిపోకపోవడంతో ఎక్కువ పాఠశాలల్లో ఉపాధ్యాయులకు చేతిచమురు వదిలేది. కూటమి ప్రభుత్వం నిర్ణయంతో ఉపాధ్యాయ వర్గాల్లో హర్షం వ్యక్తమవుతోంది.

అలిపిరి పాదాలమండపంలో బాలాలయం

తిరుపతి,మార్చి 3ప్రభాతవార్త: అలిపిరి పాదాల మండపం శ్రీవేంకటేశ్వర స్వామి, లక్ష్మీనారాయణ స్వామి ఆలయాల్లో సోమవారం బాలాలయం శాస్త్రోక్తంగా జరిగింది. ఇక్కడే గోదా అమ్మవారి ఆలయంలో అష్టబంధనం కారణంగా మూడురోజులుగా బాలాలయం కార్యక్రమం పూర్ణాహుతితో ముగిసింది. ఉదయం యాగశాలలో వైదిక కార్యక్రమాలు, పూర్ణాహుతి, కుంభప్రదక్షణ జరిగింది. ఆలయంలోని ముఖమండపంలో నమూనాలయం ఏర్పాటుచేసి మూలవర్ల చిత్రపటాలను ఏర్పాటుచేశారు.

యాగశాలలో కలశాల ఉద్వాసన

శ్రీకాళహస్తి,మార్చి 3 ప్రభాతవార్త: శ్రీకాళహస్తీశ్వరాలయంలో నిర్వహిస్తున్న మహాశివరాత్రి బ్రహ్మోత్స వాల్లో భాగంగా సోమవారం యాగశాలలో కలశోద్వాసన కార్యక్రమాలను నిర్వహించారు. పది రోజుల పాటు వేదపండితులు వేద మంత్రాలతో పునీతమైన యాగశాలలోని కలశాలను ఉద్వాసన కార్యక్రమాలు నిర్వహించారు. మాజీ ధర్మకర్తల మండలి చైర్మెన్ కోలా ఆనంద్‌కుమార్ ముఖ్యఅతిధిగా హాజరయ్యారు. ఆలయ అభిషేక ప్రధానార్చకులు డాక్టర్ స్వామినాధన్ గురుకుల్, ప్రధానార్చకులు సంబంధం గురుకుల్, పౌరోహితులు అర్థగిరి,నిరంజన్,సురేంద్ర స్వామిలు కలశాలను తీసుకొని ఆలయంలో ప్రదర్శన నిర్వహించారు.కలశాలను భక్తులు భక్తి భావంతో దర్శించుకున్నారు. కార్యక్రమాలను ఆలయ ఎఇఓ లోకేష్‌రెడ్డి, టెంపుల్ ఇన్స్పెక్టర్ సుదర్శనం పర్యవేక్షణలో కార్యక్రమాలు ముగిసాయి.

గజవాహనంపై శ్రీనివాసుడు

శ్రీకాళహస్తిరూరల్,మార్చి 3 ప్రభాతవార్త : శ్రీకాళహస్తి మండలం తొండమాన్‌పురంలో వెలసిన టిటిడి సారధ్యంలో గజవాహనం సేవను నిర్వహించారు. సోమవారం ఉదయం సుప్రభాత సేవతో ప్రారంభిం చారు. ఉదయం నుంచి ఉత్సవాలతో పాటు అభిషేకాలు నిర్వహించారు.సోమవారం కావటంతో చుట్టుపక్కల గ్రామాల నుంచి భక్తులు విశేష సంఖ్యలో హాజరయ్యారు.ఈ సందర్భంగా గజవాహనంపై భూదేవి,శ్రీదేవి సమేత శ్రీనివాసుడు ప్రసన్న వదనంతో దర్శనమిస్తుండగా భక్తులు స్వామి అమ్మవార్లను దర్శించుకున్నారు. భక్తులకు ప్రసాదాలు అందించుకుంటూ ముందుకు సాగారు. ఉత్సవంతో పాటు అర్చకులు రమణాచార్యులు, బాబు, కృష్ణ, జయకుమార్, గోపి, మాధవాచార్యులు తదితరులు పాల్గొన్నారు. సూపరింటెండెంట్ జ్ఞానప్రకాష్, టెంపుల్ ఇన్స్పెక్టర్ రవి కుమార్‌రెడ్డి, కందాటి శేఖర్‌రెడ్డి సర్పంచ్ బర్రెహేమభూషణ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

ప్రశాంత వాతావరణంలో ఇంటర్మీడియేట్ పరీక్షలు

– పిసిఆర్ జూనియర్ కళాశాల పరీక్షా కేంద్రంను తనిఖీ చేసిన ఎస్పీ మణికంఠ చందోలు

చిత్తూరు రూరల్, మార్చి 3 ప్రభాతవార్త: విద్యార్థులు ప్రశాంత వాతావరణంలో పరీక్షలు రాసేలా ఏర్పాట్లు చేపట్టాలని ఎస్పీ మణికంఠ చందోలు అధికారులను ఆదేశించారు. చిత్తూరు పిసిఆర్ ప్రభుత్వ జూనియర్ కళాశాల పరీక్షా కేంద్రంలో సోమవారం ప్రారంభమైన ఇంటర్మీడియేట్ ద్వితీయ సంవత్సరం పరీక్షలను ఎస్పీ మణికంఠ చందోలు తనిఖీ చేశారు. ఈ సందర్భంగా ఎస్పీ మణికంఠ చందోలు పరీక్షా కేంద్రాల్లో విద్యార్థులు కూర్చొని పరీక్షలు రాసే హాలు, పరీక్షా కేంద్రంలో విద్యార్థులకు కల్పిస్తున్న సౌకర్యాలను పరిశీలించారు. ఎస్పీ మాట్లాడుతూ విద్యార్థులు తమ భవిష్యత్తును మెరుగుపరచు కోవడానికి పరీక్షలు చాల కీలకమన్నారు. వారికి ఎలాంటి ఇబ్బంది లేకుండా ప్రశాంత వాతావరణంను కల్పించడం తమ బాధ్యత అన్నారు. పరీక్షల పారదర్శకతను కాపాడేందుకు పోలీసు విభాగం కట్టుదిట్టమైన చర్యలు తీసుకుంటుందన్నారు. ఈ కార్యక్రమంలో ఎస్పీతో పాటు వన్‌టౌన్ ఇన్స్పెక్టర్ జయరామయ్య, కళాశాల సిబ్బంది పాల్గొన్నారు.

అగ్నిప్రమాదంలో కాలిపోయిన అరటితోట.. డ్రిప్‌పైపులు

- రెండు లక్షల దాకా నష్టం

కుప్పంరూరల్, మార్చి 3 ప్రభాతవార్త : మండలంలోని చిన్నఓని గ్రామంలో ఓ రైతు పొలంలో అనుమానాస్పద రీతిలో అగ్నిప్రమాదం సంభవించి మంటలు వ్యాపించడంతో రైతు సాగు చేస్తున్న అరటితోట, డ్రిప్‌పైపులు దెబ్బతిన్నాయి. స్థానికులు తెలిపిన మేరకు వివరాలిలా.. గ్రామానికి చెందిన చిన్నప్ప అనే రైతు ఎకరా పొలంలో అరటితోట సాగు చేస్తున్నాడు. డ్రిప్ పరికరాలు సైతం పొలంలో ఉన్నాయన్నారు. అయితే ఏం జరిగిందో తెలియదు కానీ ఉన్నట్లుండి ఒక్కసారిగా అరటితోటలో మంటలు వ్యాపించడంతో రెస్కో అధికారులకు, ఫైర్ అధికారులకు సమాచారం ఇవ్వగా రెస్కో అధికారులు వచ్చి వెంటనే విద్యుత్ సరఫరా నిలిపేశారన్నారు. మంటలు వ్యాపించడంతో అరటితోటతో పాటు డ్రిప్ పరికరాలు, టెంకాయ, నేరేడు చెట్లు దగ్ధమైనాయన్నారు. సుమారు రెండు లక్షల దాకా నష్టం వాటిల్లిందని బాధిత రైతు వాపోయాడు.

అందరి సహకారంతో... బ్రహ్మోత్సవాలు విజయవంతం!

(ప్రభాతవార్త-శ్రీకాళహస్తి)

శ్రీకాళహస్తీశ్వరుని బ్రహ్మోత్సవాలు 13రోజుల పాటు నిర్వహించటం ఆనవాయితి. ఈ ఏడాది ఆలయకార్యనిర్వహణాధికారి డి.బాపిరెడ్డి, శాసన సభ్యుడు బొజ్జల వెంకటసుధీర్‌రెడ్డి బాధ్యతలు చేపట్టిన స్వల్పవ్యవధిలో నభూతో అన్నట్లు నిర్వహించి శభాష్ అనిపించు కున్నారు. అయితే ఈ ఉత్సవాలను విజయవంతం చేయటానికి ఆలయంలోని అందరి సహకారం తొడ్పడింది. వారే కాక కీలకంగా మున్సిపాలిటి, విద్యుత్,పోలీసు,రెవెన్యూశాఖల అధికారులు ఆలయా ధికారులతో ఎంతో సహకరించారు. మహాశివరాత్రి బ్రహ్మోత్సవాల్లో ఇఓ బాపిరెడ్డి, శాసనసభ్యుడు సుధీర్‌రెడ్డి సూచనలతో ఎంతో చక్కగా ప్రణాళికా బద్ధంగా రూపకల్పన చేసుకున్నారు. సిబ్బందికి బాధ్యతలు అప్పగించారు. ఉత్సవాలు, మహాశివరాత్రి జనజాగరణ, రథోత్సవం, తెప్పోత్సం, రోజువారి ఊరేగింపులు, ప్రసాదాలు,పారిశుద్ధ్యం, విఐపిల దర్శనాలు ఇలా ఎక్కడికక్కడ బాధ్యతలు అప్పగించి తేడాలొస్తే మీరే ఇంటికి వెళతారని ప్రకటించారు. అయితే కొన్ని చిన్న చిన్న పోరబాట్లు జరిగినా ప్రధానోత్సవాల్లో ఎలాంటి ఒడుదుడుకులు లేకుండా సాగాయి. జనంలో గతంలో ఎన్నడూలేని విధంగా ఈఏడాది ముక్కంటీశుని 'సుదర్శనం' చేసుకున్నామనే ప్రశంసలందు కున్నారు.

జవాబుదారితనంతో వ్యవహరించారు:ఇఓ

శ్రీకాళహస్తీశ్వరుని బ్రహ్మోత్సవాల్ని విజయవంతం చేయటానికి తన సిబ్బంది రేయింబవళ్ళు కష్టపడి పని చేశారు.అందరి సహకారం ఉండటంతోనే విజయవంతం చేయగల్గినాము. ఏ ఒక్కరి వల్లనే ఉత్సవాలు సాగవు, ఆలయంలో పని చేసే చిరుద్యోగి నుంచి ఉన్నతాధికారుల వరకు ఈ ఉత్సవాలు తమ ఇంటిలోని కార్యక్రమంగా నిర్వహించబట్టే సత్ఫలితాలు వచ్చాయి. భక్తుల్ని సుదర్శనం అవకాశం కల్పించగల్గినాము. ప్రతి అంశంలోనూ ఎంతో జాగురూకత తీసుకున్నారు.

అప్పగించిన పనులు మేము నిర్వహించాం:లోకేష్‌రెడ్డి

ఏదైనా పనులు అనుకుంటే పట్టువదలని అధికారిగా ఇఓ పని చేశారు. మా చేత పనులు చేయించారు. ఈ సారి మనం ఏం చేయాలి? అనే ప్రణాళికా బద్ధంగా వ్యవహరించారు. రేయింబవళ్ళు కార్యాలయం లోనే కూర్చొని పనులు పర్యవేక్షిం చారు. పూల అలంకరాలకు అయితే రెండు రోజులు రాత్రి పగలు ఇఓనే కూర్చొని నిర్వహించారు. అంతేకాక స్థానిక వివిధ శాఖల అధికారులు శాసనసభ్యుడు చొరవతో విజయవంతం చేయగల్గినాము.

సంప్రదాయబద్ధంగా పూజలు,సేవలు: సంబంధం గురుకుల్

శ్రీకాళహస్తీశ్వరాలయం పురాణ ప్రసిద్ధి చెందిన ఆలయం.ఈ ఆలయంలో కొన్ని సంప్రదాయాలు, ఆచార వ్యవహారాలున్నాయి. మారుతున్న కాలానుగుణంగా పూజలు, సేవలు నిర్వహించటంలో ఆలయ కార్య నిర్వహాణాధికారి డి.బాపిరెడ్డి ఎప్పటికప్పుడు సూచనలిస్తూ సలహాల్ని ఇవ్వటంతో తాము పూజా,సేవా, ఉత్స వాలను నిర్వహించగల్గినాము. అలాగే కళ్యాణోత్సవంలో భక్తుల మనోభావాలకు అనుగుణంగా నిర్వహించారు.వారి సమయస్ఫూర్తితో సమయపాలనతో భక్తుల నుంచి చక్కటి స్పందన వచ్చింది.

ప్రధానోత్సవాలు విజయవంతం:అలంకార గురుకుల్

శ్రీకాళహస్తీశ్వరాలయంలో నిర్వహించిన మహాశివరాత్రి బ్రహ్మోత్సవాల్లో విజయ వంతం చేయటంలో ఎప్పటికప్పుడు ఏ చర్యలు తీసుకోవాలనే అంశంలో ఇఓ కొత్తగా బాధ్యతలు చేపట్టినా అన్ని సకాలంలో సాగేలా చర్యలు తీసుకున్నారు. ముఖ్యంగా అలంకారానికి సంబంధించి పూజలు సరఫరాకు సంబంధించి సకాలంలో అందించటంతో తాము అలంకారాలుచక్కగా చేయగల్గినాము.. అంతేకాక వచ్చిన వారు ఎవరూ నిరాశ చెందకుండా ఎప్పటికప్పుడు ఇఓక్కు చొరవ అభినందనీయం

ఇంజనీరింగ్ విభాగం సేవలు అనిర్వచనీయం: ఇఇ మురళీధర్‌రెడ్డి

శ్రీకాళహస్తీశ్వరాలయంలో మహాశివరాత్రి బ్రహ్మోత్సవాలు విజయవంతం కావటానికి మరో పిల్లర్‌గా ఇంజనీరింగ్ విభాగం. తమను నడిపించటంలో ప్రణాళికా బద్ధంగా ఇఓ, శాసనసభ్యులు,ఎంతో సహకరి ంచారు. గతంలో కన్నా ఎన్నో అభివృద్ధి కొత్త కార్యక్రమాల్ని అమలు చేశాము. మహాశివరాత్రి రోజు భక్తులకు సుదర్శనం ఏర్పాటుకు క్యూలైన్లు ఏర్పాటులో ఆయన చూపిన చొరవ ప్రశంసనీయం.అలాగే భక్తులకు కనీస తాత్కాలిక సదుపాయాలు కల్పించటంలో ఎప్పటి కప్పుడు తన సిబ్బందిని పరుగులు తీయించారు.

దేవస్థానం సహకారం అభినందనీయం: డివైయస్‌పి నరసింహమూర్తి

ఏ ఉత్సవాలైనా విజయవంతం కావాలంటే స్థానిక నాయకుల చొరవ ఎంతో అవసరం. ఈ సహకారం స్థానిక శాసనసభ్యులు, వారి సహచరులు తమకు అందించారు. బ్రహ్మోత్సవాలకు వచ్చిన భక్తులకు ఎలాంటి ఇబ్బంది కల్గకూడదని ఆయన ఆదేశాలు తాము తీసుకునే నిర్ణయాలకు దేవస్థానం ఇఓ సహకారంతో తమ సిబ్బంది సమర్థవంతంగా పని చేయగల్గినారు.

మౌళిక సదుపాయాలు కల్పించగల్గినాము: కమిషనర్

శ్రీకాళహస్తిలో జరిగే ధార్మిక కార్యక్రమాల్లో మహాశివరాత్రి బ్రహ్మోత్సవాలు ప్రతిష్టాత్మకం. ఈ ఉత్సవాలకు వచ్చిన భక్తులకు పారిశుద్ధ్యం, మంచినీటి సరఫరా లైటింగ్‌ల కల్పనలో తొటి సిబ్బంది సహకారంతో విజయం సాధించ గల్గినాము. ఎప్పటికప్పుడు శాసనసభ్యులు సమీక్షా సమావేశాలు నిర్వహించి సమస్యల్ని తమ దృష్టికి తీసుకురావటంతో పరిష్కరించగల్గినాము.

కార్మికుల సహకారం మెచ్చుకోదగినది: శానిటరీ ఇన్స్పెక్టర్ బాలకృష్ణ

శ్రీకాళహస్తి మహాశివరాత్రి బ్రహ్మోత్సవాల్లో ఒక్కరోజు మాత్రం ఆలయంలో దర్శనాలు. మిగిలిన 12 రోజులు గ్రామోత్